ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -159 | పేజీలు - 8 | వెల - 03/- | ఆదివారం14 సెప్టెంబర్ 2025

# శాంతిభద్రతలతోనే
# రాష్ట్రానికి పెట్టుబడులు

## జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమావేశం

**రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించవద్దని కఠిన హెచ్చరిక**

**వివేకా హత్య, సింగయ్య మృతి కేసులను అధ్యయనం చేయాలని సూచన**

**దర్యాప్తులో టెక్నాలజీ వాడకం పెంచాలని ఆదేశం**

**'రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్' విధానాన్ని పాటించాలని పోలీసులకు పిలుపు**



అమరావతి **సెప్టెంబర్ 13రిపబ్లిక్ న్యూస్** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయిమిగతాది 2లో...

# ఈశాన్య భారతం
# దేశానికే 'గ్రోత్ ఇంజిన్'

**మిజోరంలో రూ. 9,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం**

**మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం**

**దేశానికి ఈశాన్య రాష్ట్రాలు వృద్ధి చోదక శక్తిగా మారాయని వ్యాఖ్య**

**కీలకమైన బైరబీ-సైరంగ్ రైల్వే ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని**

**ఢిల్లీ, కోల్‌కతా, గువాహటికి మూడు కొత్త రైలు సర్వీసుల ప్రారంభం**

**గత ప్రభుత్వాలు ఈశాన్యంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేశాయని విమర్శ**

ఇంఫాల్ **సెప్టెంబర్ 13రిపబ్లిక్ న్యూస్** మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు.



మిగతా 2లో.

# సొంతింటి కల సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి

**సుప్రీం ధర్మాసనం సూచన**



న్యూఢిల్లీ **సెప్టెంబర్ 13రిపబ్లిక్ న్యూస్**
పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన మిగతాది 2లో...

# సుపరిపాలన వేళ
# వైషమ్యాల కుట్రలు

## పదేళ్లుగా చూస్తున్నాం... అలాంటి వారి ఉచ్చులో పడవద్దు: పవన్ కల్యాణ్

**సోషల్ మీడియా, యూట్యూబ్ చానెళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన**

**మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణకు జనసేనాని ఆదేశం**

అమరావతి **సెప్టెంబర్ 13రిపబ్లిక్ న్యూస్**
రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు.మిగతాది 2లో...



# ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

పలు జిల్లాల ఎస్పీల బదిలీలు..నియామకాలు - తిరుపతి ఎస్పీగా తిరిగి సుబ్బారాయుడు నియామకం




2లో.

# ఎన్డీయే ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదు

**సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని రోజా విమర్శ**

**పవన్ కల్యాణ్‌కు ఓటేసినందుకు ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్య**



ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని, అబద్ధాలు చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని ఆమె ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు.ముఖ్యంగా మెడికల్ కాలేజీల విషయంలో మంత్రులు చేస్తున్న ప్రచారాన్ని రోజా తప్పుబట్టారు. మంత్రులు చూపిస్తున్న వీడియోలు నిజమైనవి కావని, అవన్నీ ఫేక్ అని ఆరోపించారు. హోంమంత్రి అనిత మెడికల్ కాలేజీలపై చూపించింది ప్రజెంటేషన్ కాదని, అది ఆమె ఫ్రస్టేషన్ అని ఎద్దేవా చేశారు. మిగతాది 2లో...

# విశాఖ స్టీల్‌పై లెఫ్ట్ పార్టీల దుష్ప్రచారం

**మూడు రాజధానుల పేరుతో జగన్ నాటకాలు**

**-కూటమి ద్వారా ఎపిలో అభివృద్ధి పరుగులు**

**బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ వెల్లడి**



2లో.

# కృష్ణా జలాల్లో న్యాయమైన
# వాటాను సాధించి తీరాలి

**ఏపీ అక్రమ తరలింపును ఆధారాలతో సహా కృష్ణా ట్రైబ్యునల్ ముందుంచాలి: రేవంత్ రెడ్డి**

**రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని వ్యాఖ్య**

**నీటి వాటాను సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారని ఆరోపణ**

**సెప్టెంబర్ 13రిపబ్లిక్ న్యూస్**
కేసీఆర్ నిర్లక్ష్యం కారణంగానే ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోయిందని, ఏపీ అక్రమ తరలింపును ఆధారాలతో సహా కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ ముందు నివేదించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.మిగతాది 2లో...



# శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు

**(మొదటి పేజీ తరువాయి)**

. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్దేశర చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలమని సీఎం అన్నారు. అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెల నుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు- ఉండేవాళ్లు. దీంతో చాలా మంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో ÷-థసైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్ వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం. నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను.' అని సీఎం చంద్రబాబు అన్నారు. నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడి చేశారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు..? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా - ల్గ÷కె-మోర్ మైన్లు ఉంటే తొలగించాలని... వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా వ్యవహరించడం వల్లనే హైదరాబాద్‌కు పెట్టబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణం అవుతాయి.' అని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు- అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మృతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటు-ంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి వివరించారు. నేడు నేరాల తీరు మారింది. అంటే మీ దర్యాప్తు తీరు కూడా మారాలి. -టె-క్నాలజీని 100 శాతం ఉపయోగించుకోండి. ఇన్వెస్టిగేషన్‌లో -టె-క్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ఇస్తుంది. సీసీ టీ-వీలు లేకపోతే పాస్టర్ ప్రవీణ్ మృతిని ప్రభుత్వానికి చుట్టేవాళ్లు. ప్రవీణ్ మృతి విషయంలో వాస్తవాలను -టె-క్నాలజీతో స్పష్టంగా చెప్పగలిగాం. లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎంత నష్టం జరిగిదో... ఎన్ని గొడవలు జరిగేవో ఆలోచించండి. ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘీక శక్తులు భయపడేలా పని చేయండి. సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి. మహిళల వ్యక్తిత్వ హననం చేసే వాళ్లను ఉపేక్షించకండి. సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు, సైబర్ -కై-ం, క్రిమినల్ పాలిటిక్స్ బిగ్ ఛాలెంజ్ గా మారాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి... క్రిమినల్స్ కు భయం ఉండాలి. తప్పు చేస్తే దొరుకుతాం అనే ఆలోచన వస్తే నేరాలు తగ్గుతాయి. ప్రజా ప్రతినిధులతో సామరస్యంగా, సమన్వయంతో పని చేయండి. తప్పు చేస్తే మాత్రం ఏ పార్టీ వాళ్లను అయినా శిక్షించండి. ఈ విషయంలో రాజీలేదు. మా ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పేదానిలో మంచి ఉంటే పాటించండి. తప్పు ఉంటే చేయమని చెప్పను. మా పార్టీ వాళ్లు చెప్పరు. ఇది కూటమి విధానం అని సీఎం అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది రియాక్ట్ రీచ్, రెస్పాండ్, రిజల్ట్ అనే విధానంలో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ఈశాన్య భారతం దేశానికే 'గ్రోత్ ఇంజిన్'

**(మొదటి పేజీ తరువాయి)**

మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.
మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు-చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.
జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.
మిజోరం పర్యటన అనంతరం ప్రధాని మణిపూర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు. అక్కడ చురచంద్‌పూర్, ఇంఫాల్‌లలో సుమారు రూ. 8,500 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు.

# విశాఖ స్టీల్‌పై లెఫ్ట్ పార్టీల దుష్ప్రచారం

విశాఖపట్నం, **సెప్టెంబర్ 13రిపబ్లిక్ న్యూస్** గత జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడిందని,దీనిని ప్రజలు అప్పుడే ఎలా మరచిపోతారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యవహారించారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. శనివారం విశాఖపట్నంలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాధవ్ మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పురోభివృద్ధి చెందుతోందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు. విశృాఖ ప్లాంట్‌కు ఎలాంటి ధోకా లేదన్నారు. అమ్మడం అన్న పరిస్థితి లేకుండా ఆర్థిక సాయంతో కేంద్రం ఆదుకుందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది అన్ని దేశాల్లోనూ జరుగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని మొదట కోరింది బీజేపీనే. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఏదో జరిగిపోతోందని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో జరుగుతున్న మంచిని ఎందుకు బయటకు చెప్పడం లేదని పీవీఎన్ మాధవ్ ప్రశ్నల వర్షం కురిపించారు. విశాఖలో సారథ్యం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని... ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. విశాఖలోని రైల్వే మైదాన వేదికలో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. సారథ్యం యాత్ర బహిరంగ సభలో బీజేపీలోని ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించామని గుర్తుచేశారు. సారథ్యం యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీలోని ప్రతి కార్యకర్త పని చేయాలనే విధంగా సారథ్యం యాత్ర చేపట్టామని వెల్లడించారు. సారథ్యం యాత్రలో వైతాలికులను గుర్తించి వారిని స్మరించుకున్నామని తెలిపారు. సారథ్యం యాత్రలో చాయ్ పై చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయి. అక్టోబర్ 2తేదీన ఏపీవ్యాప్తంగా ఖాదీ సంతలను నిర్వహిస్తాం. నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సాహసోపేతమైన నిర్ణయం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అనేక రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. సెప్టెంబర్ 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నంలో పర్యటిస్తారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతమైంది. విశాఖలో 'సారథ్యం' బహిరంగ సభను ఆదివారం నిర్వహించనున్నట్లు మాధవ్ తెలిపారు. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో పాటు-.. రాష్ట్ర నేతలు హాజరవుతున్నారు. విశాఖలోని రైల్వే మైదానం వేదిక ఈ సభ జరగనుంది. 'సారథ్యం' బహిరంగ సభలో విశాఖలోని పార్టీ ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నట్లు- మాధవ్ తెలిపారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చింది. ఈ యాత్రలో చాయ్‌పే చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని మాధవ్ పేర్కొన్నారు.

# కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించి తీరాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ నెల 23 నుంచి 25 వరకు ఢిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ విచారణ జరగనున్న నేపథ్యంలో, ట్రైబ్యునల్ ముందు వినిపించాల్సిన వాదనలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాను సాధించేందుకు గట్టిగా పట్టుబట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన బలమైన వాదనలను వినిపించాలని ఆయన అన్నారు. కృష్ణా నదిపై చేపట్టిన ప్రాజెక్టుల వివరాలన్నింటినీ ట్రైబ్యునల్ ముందుంచాలని ఆదేశించారు. గతంలో సరైన శ్రద్ధ కనబరచకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన అన్నారు.కృష్ణా జలాల్లో వాటా సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారని, నీటి వాటాల విషయంలో ఆయన తెలంగాణకు ద్రోహం చేశారని విమర్శించారు. పాలమూరు, డిండి వంటి అనేక ప్రాజెక్టులను పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు.

# ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

అమరావతి **సెప్టెంబర్ 13రిపబ్లిక్ న్యూస్**

మొన్న ఐఎఎస్‌లను బదిలీచేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, వీటిలో ఏడు జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12 జిల్లాల్లో ఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు- జారీ చేసిన ఉత్తర్వుల్లో సీఎస్ స్పష్టం చేశారు. తిరుపతి ఎస్పీగా గతంలో తొలగించిన సుబ్బారయుడుని తిరిగి నియమించారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ: రాహుల్ మీనా, బాపట్ల జిల్లా ఎస్పీ: ఉమామహేశ్వర్,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ: అజితా వేజెండ్ల,తిరుపతి జిల్లా ఎస్పీ: సుబ్బారాయుడు,అన్నమయ్య జిల్లా ఎస్పీ: ధీరజ్ కునుగిలి,వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ: నచికేత్, నంద్యాల జిల్లా ఎస్పీ: సునీల్ షెరాన్ కొత్త ఎస్పీలుగా నియమితులయ్యారు. విజయనగరం జిల్లా ఎస్పీ: ఎ.ఆర్.దామోదర్,కృష్ణా జిల్లా ఎస్పీ: విద్యాసాగర్ నాయుడు, గుంటూరు జిల్లా ఎస్పీ: వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా ఎస్పీ: డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లా ఎస్పీ: హర్షవర్ధన్ రాజు,చిత్తూరు జిల్లా ఎస్పీ: తుషార్ డూడి,శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ: సతీష్ కుమార్ వీరంతా ఈ జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేయబడ్డారు. మరోవైపు శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలు యథాతథంగా కొనసాగుతారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఉంది. ఇక, ఈ వారంలో రోజుల వ్యవధిలోనే రెండు దశల్లో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆ వెంటనే ఐపీఎస్ అధికారులను కూటమి ప్రభుత్వం బదిలీ చేసింది.

# మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి

**(మొదటి పేజీ తరువాయి)**

అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్ల, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమి-టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు- చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

# సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

**(మొదటి పేజీ తరువాయి)**

శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ-వల మచిలీపట్నంలో చోటు- చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు- కూమిటీ-లోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీ-సులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు.

# ఎన్డీయే ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదు

**(మొదటి పేజీ తరువాయి)**

"చంద్రబాబు ఇచ్చిన ఫేక్ వీడియోలతో మంత్రులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారికి దమ్ముంటే నాతో పాటు వస్తే నిజమైన మెడికల్ కాలేజీలను చూపిస్తాను" అని సవాల్ విసిరారు. చంద్రబాబు తన సుదీర్ఘ పాలనలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా కట్టలేదని ఆమె గుర్తుచేశారు.జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలు సమస్యలు పరిష్కరిస్తారని ఓట్లు వేస్తే, పవన్ మాత్రం సినిమా షూటింగులు చేసుకుంటూ, ప్రభుత్వ ధనంతో ప్రత్యేక విమానాల్లో తిరుగుతున్నారని విమర్శించారు. రాష్ట్ర సమస్యలను గాలికొదిలి, ప్యాకేజీల కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. "ఆయనకు ఓటు వేసినందుకు ప్రజలు ఇప్పుడు సిగ్గుపడుతున్నారు" అని అన్నారు.ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని రోజా మండిపడ్డారు. చంద్రబాబు. లోకేశ్ మెప్పు పొందడం కోసమే మంత్రులు సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. జగన్ బెంగళూరులో ఉన్నారని విమర్శిస్తున్న టీడీపీ, జనసేన నేతలు.. గతంలో వారు ఓడిపోయినప్పుడు ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఆమె ప్రశ్నించారు.

# సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం

## జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 13( రిపబ్లిక్ న్యూస్)**
సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులతో పేర్కొన్నారు.. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు..
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు కలెక్టర్ గా ఫస్ట్ పోస్టింగ్ అని తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు...కలెక్టర్ లుగా నియమితులైన వారందరితో ముఖ్యమంత్రి మాట్లాడారని, జిల్లాలను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చి దిద్దాలని ఆదేశించారన్నారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు పనిచేయాలని సూచించారు.. ప్రజలకు మేలు జరిగే విధంగా, సంక్షేమాన్ని అందించే విధంగా,అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు



కేసులు, ఆర్టీఐ అంశాల్లో అలసత్వం వహించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు..పనుల్లో వేగం ముఖ్యం అని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరం అని, ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా పని చేద్దామన్నారు. సానుకూల దృక్పథంతో, సంతోషకర వాతావరణంలో, స్మార్ట్ గా పని



చేద్దామని కలెక్టర్ అధికారులకు సూచించారు.
అనంతరం జిల్లా అధికారులు పరిచయం చేసుకుని, పుష్పగుచ్చాలు అందించి కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## కర్నూలు ముజఫర్ నగర్ లో విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 13)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై కర్నూలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లా గా తీర్చిదిదాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఈ సంధర్భంగా శనివారం కర్నూల్ డీఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ నాలుగో పట్టణ



సిఐ విక్రమసింహ, ఎస్సైలు మోహన్ కిషోర్ ,గోపీనాథ్ ,రామ మునయ్య , పోలీసు సిబ్బంది కలిసి కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజఫర్ నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్, సమస్యాత్మక వ్యక్తుల ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 4 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరూ చట్ట వ్యతిరేక కార్యక్రమాల జోలికి వెళ్ళకూడదని, నేరాలు చేసే వారి గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని తెలియ జేశారు

## కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ .

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 13)**
కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ని కర్నూల్ నగరంలోని స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో శనివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేశారు



## కస్తూరి స్కూల్ ఆర్య పార్య సీనియర్స్ మిట్ కామ్ం సెలక్షనస్

**ఓర్వకల్లు ప్రతినిధి,
సెప్టెంబర్ 13, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం నాడు,ఆర్య పార్య సీనియర్స్ మిట్ కామ్ం సెలక్షనస్ లో 12న కర్నూలు స్టేడియంమ్ లో కె జి బి వి ఓర్వకల్లు మొదటి స్థానం సంపాదించుకుంది రాష్ట్రస్థాయి పోటీలు 25 నుండి 27 వరకు



పలనాడు జిల్లాలో జరుగుతాయి అని నాగరత్నమయ్య తెలిపారు, జిల్లా జట్టునకు ఎంపికైన విద్యార్థులను కస్తూరి స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎంపికైనందుకు స్కూల్ తరపున వారిని అభినందించారు, జిల్లా జట్టునకు ఎంపికైనవిద్యార్థులను ఇన్చార్జి బి,రామేశ్వరి, పిఈటి ఆర్, వెంకటలక్ష్మి ఉపాధ్యాయులు వారిని అభినందించారు

## మున్నా ఎలక్ట్రానిక్ అధినేత హుసేన్ భాష కుమారుడు డాక్టర్ షేక్.అల్తాఫ్ హుసేన్ వలిమా వేడుకలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖులు.

**పాములపాడు సెప్టెంబర్ 13 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో మున్నా ఎలక్ట్రానిక్ అధినేత-షేక్.హుసేన్ భాష కుమారుడు ఫిజియోథెరపిస్టు డాక్టర్ షేక్.అల్తాఫ్ హుసేన్ వలిమా(పెళ్లి) వేడుకలో ప్రముఖులు మండల కో ఆప్టేడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు-కలబండి.అంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు- ఎస్.షేక్షాఅలి, మండల ఉపాధ్యక్షుడు-షేక్.మహమ్మద్ రఫీ, సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్- ఎస్.షర్ఫుద్దీన్ అలి, సోషల్ మీడియా ప్రతినిధి-డక్కా.శ్రీకాంత్,తదితరులు





పాల్గొని, షాది ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా షేక్.అరిఫ్ భాష, నాయకులు ఆదిల్ భాష, ఎస్.రఫీ, మౌలాలి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొనడం జరిగింది.

## సొంత ఆటో రిక్షా దానికి సంబంధించిన డాక్యుమెంట్లు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి

**ఓర్వకల్లుప్రతినిధి, సెప్టెంబర్ 13, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శనివారం నాడు,రాష్ట్ర ప్రభుత్వము సొంత ఆటో రిక్షా /మోటర్ క్యాబ్ /మ్యాక్స్ క్యాబ్ కలిగిన ఆటో డ్రైవర్ల కు ఆటో మరమ్మత్తులు బీమా మరియు అత్యవసరాల ఖర్చులకోసం 2025-2026 ఆర్థిక సంవత్సరం నుండి ఒక్కొక్కరికి 15వేల రూపాయలు ఆర్థిక సహాయము దసరా రోజున అందజేయవలనని నిర్దేశించడం జరిగినది. ఈ



పథకం కింద ఆర్థిక సహాయము పొందవలనన్న ఈ కింద అర్హతలు కలిగి ఉండవలెను 1)లబ్ధిదారుడు సొంతంగా ప్యాసింజర్ ఆటో రిక్షా/ మోటార్ క్యాబ్ కలిగి ఉండవలెను, 2)ఆటో రిక్షా నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను. 3)వాహనము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిజిస్టర్ చేయబడి ఉండాలి. 4)దరఖాస్తుదారుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పై ఆధార్ కార్డు ఉండాలి 5)దారిద్రరేఖకు దిగువ వున్న కుటుంబాలకు చెందిన వాడై ఉండాలి ( తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి ) 6)దరఖాస్తు దారుడి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి లేదా ప్రభుత్వపెన్షన్ దారుడు ఎవరు ఉండకూడదు. 7)ఆదాయ పన్ను చెల్లించి వారు ఉండకూడదు.8)నెలసరి విద్యుత్తు వినియోగము 300 యూనిట్లకు లోపు ఉండాలి. 9)వ్యవసాయ భూమి మూడు ఎకరాల తడి / 10 ఎకరం పొడి లేదా 10 ఎకరాలు తడి పొడి లోపు ఉండాలి. 10) మున్సిపల్ ప్రాంతంలో 1000 చదరపుపైన అడుగుల నివాస స్థలము ఉండకూడదు. 11)వాహనాలపై పెండింగ్ చలాన్లు కూడా ఉండకూడదు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం కింద అర్హత పొంది లబ్ధి పొందిన వారి యొక్క జాబితాను రవాణా శాఖ గ్రామ సచివాలయం యొక్క శాఖకు అనుసంధానం చేయబడుతున్నది సదరులబ్ధిదారులు ఈనెల 17వ తేదీ నుండి ఈ పథకం క్రింద ఆర్థిక సాయం పొందుటకు గ్రామ సచివాలయాలలో ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్నటకు అవకాశం కల్పించబడుచున్నది గతంలో ఆర్థిక సాయం పొందని వారు యొక్క దరఖాస్తులు 19వ తేదీ నుండి సచివాలయం నందు అప్లై చేసుకుని వచ్చు. సచివాలయం నందు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్నిటిని 22వ తేదీ లోపు క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితా రూపొందించడం జరుగుతున్నది అర్హుల జాబితాను 24వ తేదీ ప్రదర్శించడం జరుగును అదే రోజు రవాణా శాఖ వారికి జాబితా అందజేయడం జరుగుతున్నది. ఎంపీడీవో ఓర్వకల్లు

# ప్రజల్లో చైతన్యం కలిగేలా విస్తృత ప్రచారం చేయండి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ - సామాజిక మాధ్యమాల ప్రభావితులతో సమావేశం

### ప్రతిభ కనబరిచిన వారికి “రెస్పాన్సిబుల్ సిటిజన్” అవార్డు

**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**
నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటిగా మార్చేందుకు ప్రజల్లో చైతన్యం కలిగేలా సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. శనివారం నగరపాలక కార్యాలయంలో సామాజిక మాధ్యమాల ప్రభావితులతో ( సోషల్ మీడియా ఇన్ఫ్లెన్సర్లు) సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కలిగించడానికి విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత బలపరిచేందుకు
We for Kurnool పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. ప్రజల్లో చైతన్యం పెంచేలా సామాజిక మాధ్యమాల ప్రభావితులు వినూత్నమైన, ఆకర్షణీయమైన పోస్టులను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. రాబోయే 100 రోజుల్లో సరికొత్త ఆలోచనలతో ప్రజలను



చైతన్యపరుస్తున్న ప్రభావితులను “రెస్పాన్సిబుల్ సిటిజన్” అవార్డును ప్రజా ప్రతినిధుల సమక్షంలో అందజేస్తామన్నారు. తర్వాత అలాంటి వారిని మరింత ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు.నగరాన్ని శుభ్రంగా, హరితంగా మార్చేందుకు ఇన్ఫ్లుయెన్సర్ల పాత్ర కీలకమన్నారు. ఇన్ఫ్లుయెన్సర్లు గుర్తించే సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. అలాగే నగరంలో రూ.88 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వాటిపై ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగేలా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. బలమైన ప్రచారంతో యువతను ప్రేరేపించి, కొంత ఆలస్యమైనా లక్ష్యాలను చేరుకోగలమని చెప్పారు. కర్నూలును ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దడంలో అందరూ కలసి కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ఇటీవల రెండు నెలల్లో అమలు చేసిన సంస్కరణల్లో ఓపెన్ ఫోరం, సి%డ%డి వేస్ట్ మేనేజ్మెంట్, నైట్ శానిటేషన్, ఓపి విభాగం ఏర్పాటు, ఫీల్డ్ లెవెల్ మానిటరింగ్ కోసం నోడల్ ఆఫీసర్ల నియామకం వంటి అంశాలు ఉన్నాయని చెప్పారు. నగరంలో దాదాపు రూ.124 కోట్ల పెండింగ్ రెవెన్యూ వసూళ్లు ఉన్నాయని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించేలా ప్రత్యేక ప్రచరం చేయాలని సూచించారు.కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రభావితులు అఖిల్, అమీన్, కోమల్, నవీన్ రెడ్డి, రాఘవేంద్ర, సూర్యప్రకాష్, అక్బర్, సురేష్, నితిన్, సాయినాథ్, రషీద్, రాజేష్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మంచి చేసే వార్తలను అందించాలి

### రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి.భరత్

### మంచిని గుర్తించి చెడు జర్నలిజం కు స్వస్తి పలకాలి -ఆంధ్రప్రదేశ్ సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్







**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
సమాజానికి మంచి చేసే వార్తలను అందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు.
శనివారం మౌర్య హొటల్ లోని పరిణయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సి ఆర్ ప్రెస్ అకాడమీ మరియు ఏపీడబ్ల్యూజే సంయుక్తంగా కర్నూలు జిల్లా విలేకరుల పునఃశ్చరణ తరగతులు నిర్వహించిన సందర్భంగా ప్రారంభ సమావేశం లో మంత్రి టి.జి. భరత్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఏ ఐ వంటి సాంకేతికత పరిజ్ఞానం అందుబాటు లోకి వచ్చిందని, దీనిని జర్నలిజం రంగంలో వినియోగించుకొని సమాజాభివృద్ధికి తోడ్పడేలా సమాచారాన్ని అందించాలని కోరారు. విలేకరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం చాలా మంచి విషయం అని, యువ జర్నలిస్టులకు అనుభవం కలిగిన జర్నలిస్టులచే జర్నలిజం తరగతులు నిర్వహించడం వల్ల వృత్తిలో మెరుగుదల సాధించగలుతారని తెలిపారు..ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా లో ఇబ్బడి ముబ్బడిగా సమాచారం ఉంటోందని, అందులో కొంత అవాస్తవాలు కూడా ఉంటాయన్నారు.. ఈ నేపథ్యంలో ప్రజలకు మంచి సమాచారాన్ని అందించాలని మంత్రి సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ... 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మీడియా అకాడమీ ని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు జర్నలిజంలో నాణ్యతను పెంచడానికి ఏర్పాటు చేశారని తెలిపారు. 2014 లో రాష్ట్రం రెండు గా విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాలకు మీడియా అకాడమీ లు ఏర్పడ్డాయని, విశాలాంధ్ర పత్రిక లో దాదాపు 30 సంవత్సరాలు పైగా జర్నలిస్ట్ గా పనిచేసి స్వర్గస్తులైన చక్రవర్తుల రాఘవాచారి పేరుతో సి ఆర్ మీడియా అకాడమీ గా పేరు మార్పు చేసి జర్నలిస్టులకు మెలకువలు అందించడం జరుగుతోందన్నారు. మనిషి ఎప్పటికీ నిత్య విద్యార్థి అని, ఎప్పటికప్పుడు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఇంటర్నెట్ వచ్చిన తర్వాత సోషల్ మీడియా విస్తృతంగా అభివృద్ధి చెందిందని, తద్వారా ప్రజలందరూ జర్నలిస్టులుగా సమాచారాన్ని అందిస్తున్నారన్నారు. ఇందులో మంచి , చెడు రెండూ ఉన్నాయని తెలిపారు. సమాజంలో జరుగుతున్న మంచిని ప్రజలకు తెలియజేయడంతో పాటు చెడును సరిదిద్దే దిశగా వార్తలను రాయడం జర్నలిస్టుల కర్తవ్యమని స్పష్టం చేశారు. ఈ పునశ్చరణ తరగతులు జర్నలిస్టుల నైపుణ్యాలు పెంచడానికి, సమాజంలో పాజిటివ్ జర్నలిజం బలోపేతానికి ఉపయోగపడతాయని ఓ ఆంధ్రప్రదేశ్ సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ తెలియజేశారు.
షేక్ కరీముల్లా బృందం చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.
అనంతరం డెస్క్ కో ఆర్డినేషన్ అంశంపై కర్నూలు ఆంధ్ర జ్యోతి ఎడిషన్ ఇంచార్జి నవీన్ నాయుడు , ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఏఐ ట్రైనర్ విజయ్ కుమార్ శిక్షణ ఇచ్చారు.సమావేశంలో సిఆర్ మీడియా అకాడమీ సెక్రటరీ మణిరామ్,ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ఉపాధ్యక్షులు కొండప్ప, జాతీయ సభ్యులు వెంకటసుబ్బయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప లో కరెంట్ ట్రాన్స్ఫారాల దగ్గర పిచ్చి మొక్కలను తొలగించాలి

**ఓర్వకల్లు ప్రతినిధి , సెప్టెంబర్ 13, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శనివారం నాడుకర్నూలు నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల లో రాజీవ్ గృహకల్ప దాల్ మిల్లు దగ్గర ఉన్నది ఈ రాజీవ్ గృహకల్పలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూలు నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప ఈ కాలనీ డిప్యూటీ మేయర్ ను ఎన్నుకున్న ఘనత ఉంది కానీ ఈ కాలనీలో సుమారు 1500కుటుంబాలు ఉన్నాయి అందులో భాగంగానే ఇక్కడ సుమారు 3000 మందికి పైనే జీవనం సాగిస్తున్నారు వీరికి కరెంటు నీటి వసతి మోటర్ల ద్వారా ప్రభుత్వం వారు ఏర్పాటు చేశారు ఆ సందర్భంగా అక్కడ 28 బ్లాకులు ఒక్కొక్క బ్లాక్లో సుమారు 40 కుటుంబాలు ఉన్న వీరికి సుమారు 10 నుండి 14 ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేశారు ఈ ట్రాన్స్ఫర్ దగ్గర ప్రహరీ కూడా లేదు కొన్ని ట్రాన్స్ఫర్ దగ్గర సంబంధించిన వయర్లు కిందికి ఉండడం జరిగిందని ఈ ట్రాన్స్ఫారం దగ్గర కరెంటు వైర్లు పెద్దవిగా ఉండడము అలాగే అక్కడ కరెంటు ఎక్కువ



తక్కువ రావడం జరుగుతూ ఉంటుంది అక్కడ ప్రహరి గోడ ప్రహరీ కూడా లేదు ఆ ట్రాన్స్ఫారం చుట్టూ పిచ్చి మొక్కలు మొలసి కొన్ని ట్రాన్స్ఫారం లకు అల్లుకపోయి ఉన్నాయి మరికొన్ని ట్రాన్స్ఫర్ దగ్గర వర్షం వచ్చినప్పుడు బురదగా ఉంటుంది ఆ సందర్భంలో కరెంటు ట్రాన్స్ఫారం దగ్గరికి పిల్లలు పెద్దలు తెలిసో తెలియకో పోయినప్పుడు అపాయం జరగడానికి చాలా అవకాశాలు ఉన్నాయిఅని ట్రాన్స్ఫారం వయర్లు తీగలు కిందికి ఉండటం ప్రహరీ గోడ లేకపోవడం మరి కొన్ని ట్రాన్స్ఫర్ దగ్గర గుంతలు ఉన్నాయి ఏ ట్రాన్స్ఫర్ దగ్గర కూడా ప్రహరి గోడ గాని నీట్నెస్ గాని లేదు మరియు కరెంటు పోయినప్పుడు వయ్యర్లు కాలిపోయినప్పుడు లేదా మీటర్ల సమస్య వచ్చినప్పుడుమరియు వర్షం బాగా వచ్చినప్పుడు లోడు ఎక్కువ తక్కువ అయినప్పుడు కరెంటు ట్రాన్స్ఫర్ దగ్గర మంటలు రావడం కూడా జరుగుతుంది అప్పుడు సిబ్బంది వారూ కూడా ఇబ్బందులకు గురవుతారు అని ఇక్కడ తిరిగే చిన్నపిల్లలకు ఇక్కడ నివసించే ప్రజలకు కరెంటు ట్రాన్స్ఫారాల దగ్గరఅపాయం జరగకుండా రక్షణ వలయం నిర్మించాలని ప్రతి ట్రాన్స్ఫారానికి ప్రహరీ గోడ నిర్మించి
పిచ్చి మొక్కలు తొలగించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి కాలనీవాసులను ధర్నా నిర్వహించడం జరుగుతుందని
దంభోళం శ్రీనివాస రావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రామాంజనేయులు, ఖలీల్, హుస్సేన్ పీరా, విజయ్ ,మబ్బులు, భాష ,సూరి, షాకీర్ మొదలగు వారు పాల్గొన్నారు







# నూతన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసిన జిల్లా అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శనివారం నూతన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ నాగరాజు నాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎండోమెంట్ ఈసీ తిరుమలరెడ్డి, సీపీఓ అశోక్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.







# దివంగత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి అందరివాడు







## పార్టీలకు అతీతంగా నివాళులు

**అనంతపురం (ప్రతినిధి), సెప్టెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం నివాసం వద్దకు చేరుకొని తోపుదుర్తి భాస్కర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. మాజీ మంత్రులు రఘువీరా రెడ్డి, పల్లె రఘునాథ రెడ్డి, మాలగుండ్ల శంకర నారాయణ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, పుట్టపర్తి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ప్రొద్దుటూరు వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జేసీ ప్రభాకర్ రెడ్డి, ధర్మవరం కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి, తాడిపత్రి పెద్దారెడ్డి, సిద్దారెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాస్, కోగటం విజయ్ భాస్కర్ రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి



నివాళి అర్పించారు. తోపుదుర్తి భాస్కర్ రెడ్డి సతీమణి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తోపుదుర్తి కవితమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.నేడు ఉదయం 8 గంటలకు ఇంటి వద్ద నుండి అంతిమయాత్ర ప్రారంభమవుతాదని



రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చేరుకొని వ్యవసాయ క్షేత్రంలో అంతక్రియలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# క్విజ్ పోటీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

**అనంతపురం (సాంస్కృతికం), సెప్టెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** ఇంటాక్ జిల్లా చాప్టర్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వారి సహకారంతో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇంటాక్ నేషనల్ హెరిటేజ్ క్విజ్ 2025 కార్యక్రమం నిర్వహించారు.. ఈ పోటీలలో సివిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, లక్ష్మీ సీనరీ స్కూల్, పొట్టి శ్రీరాములు హై స్కూల్, శారద మున్సిపల్ కార్పొరేషన్ గర్ల్స్ హై స్కూల్ , రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులకు మొదటి దశలో వ్రాత పరీక్షలునిర్వహించారు. అందులో గెలుపొందిన నాలుగు బృందాలను మలిదశలో ఎన్నిక చేశారు. అనంతరం వారి మధ్యలో క్విజ్ మాస్టర్ ద్వారా ఐదు రౌండ్లు భిన్నమైనటువంటి సాంస్కృతిక వారసత్వ మరియు రాష్ట్ర ప్రముఖ వ్యక్తుల గురించి పోటీ నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో రోటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలలో , సివిఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు




చెందిన విద్యార్థులు మూడవ స్థానంలో,శారద మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు నాలుగో స్థానంలో నిలిచారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, పుస్తకాలను బహుమతులుగా అందజేశారు.

### టి.వి.రెడ్డికి ఇంటాక్ జీవితకాల సభ్యత్వం

అనంతపురం జిల్లా చాప్టర్ జీవితకాల సభ్యుడుగా టీవీ రెడ్డి ఉన్నాడు. ఆయనకు సభ్యత్వ గుర్తింపు కార్డు, సర్టిఫికెట్, బ్యాడ్జ్, ఇంటాక్ కేంద్ర కార్యాలయం(డిల్లీ) ద్వారా అందాయి. వాటిని జిల్లా చాప్టర్ కన్వీనర్ రామ్ కుమార్, కో కన్వీనర్ పిడతల కృష్ణమూర్తి తదితరులు



అందజేశారు.ఈ కార్యక్రమంలో సభ్యులు జూటూరు షరీఫ్, షేక్ రియాజుద్దీన్, మహమ్మద్ ఖాసీం, షేక్షావలి, శ్రీనిధి రఘు,డాక్టర్ నాగభూషణం, బి జి ఆర్ గుప్తా, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం

**అనంతపురం (ఎస్కేయూ), సెప్టెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** కృష్ణదేవరాయ యూనివర్సిటీ నందు జీవో నెంబర్ 203 నిబంధనలకు వ్యతిరేకంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం సరి కాదని ఐసా జాతీయ కార్యవర్గ సభ్యులు వేమనఆరోపించారు. నోటిఫికేషన్ లేకుండా అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించ డమేనన్నారు.అనంతరం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మధు మూర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐసా జాతీయ కార్యవర్గ సభ్యులు వేమన మాట్లాడుతూ ఎంతోమంది నిరుద్యోగులు నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటే ఇలా అక్రమంగా శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ నందు 15 మందిని అసిస్టెంట్ ప్రొఫెసర్ల గా నియమించడం సబబు కాదన్నారు. వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.యూనివర్సిటీ నందు ఏళ్ల తరబడి జీవో నెంబర్ 203 కి విరుద్ధంగా కొనసాగుతున్న ఈ 15 మంది అక్రమ అసిస్టెంట్ ప్రొఫెసర్ల పై ఇప్పటికన్నా చర్యలు తీసుకోవాలని కోరారు.అక్రమంగా నియామకమైన అసిస్టెంట్ ప్రొఫెసర్లు యూనివర్సిటీ నందు పనిచేస్తున్నారు వీరి నియామకాలలో




పారదర్శకత లేకపోవడం, నియమావళి ఉల్లంఘన, అర్హతల పరిశీలనలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుండటం అత్యంత ఆందోళన కలిగించే విషయమన్నారు. అందువల్ల యూనివర్సిటీ నందు విద్యార్థులకు న్యాయం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. అందులో భాగంగానే అక్రమంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల పై పూర్తి ఆధారాలతో సమాచారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ కి వివరించి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏ విధంగా ఈ అక్రమంగా నియామక అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేశారో ఆధారాలతో అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇందులో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇప్పటికే రాజీనామా చేసిన విషయం తెలిసిందే ..

అక్రమంగా నియామకమైన అసిస్టెంట్ ప్రొఫెసర్లు గురించి యూనివర్సిటీ అధికారులు చైర్మన్ దృష్టికి తీసకపోలేదన్నారు.అందులో భాగంగానే యూనివర్సిటీ నందు ఉన్నత విద్య మండలికి, విద్యా శాఖకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా యూనివర్సిటీ అధికారులే ఈ అక్రమంగా నియామకమైన అసిస్టెంట్ ప్రొఫెసర్ల %CAS% కు సంబంధించిన మూల్యాంకనం గుట్టు చప్పుడు కాకుండా చేశారు.దీనిని రానున్న రోజుల్లో ఉన్నత విద్యా ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకుపోతామన్నారు.ఇంకెన్ని రోజులు యూనివర్సిటీ అధికారులు అక్రమంగా నియామకమైన అసిస్టెంట్ ప్రొఫెసర్ల లను కాపాడుకుంటూ వస్తారో తెలియాలి.రానున్న రోజుల్లో అక్రమంగా నియామకమైన అసిస్టెంట్ ప్రొఫెసర్లను పూర్తిగా రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.

**యూనివర్సిటీ విషయాలు చైర్మన్ దృష్టికి ముఖ్యంగా**

యూనివర్సిటీలో తెలుగు విభాగం లాంటి వాటిలో విద్యార్థులు లేకున్న లక్షలలో ఖర్చు ఖర్చు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమ అనుమతులు అందులో సోషల్ ఎక్స్ క్లూజివ్ ఇంక్లూజివ్ విభాగానికి సంబంధించిన అక్రమ జి.ఓ %no% 142 ని రద్దు చెయ్యాలన్నారు.డిగ్రీ మరియు పీజీ ప్రవేశాల ప్రక్రియను త్వరగా చేపట్టాలని కోరారు.

**రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ స్పందిస్తూ**

గత ప్రభుత్వం నిర్ణయించిన కొన్ని జి. ఓ ల వలన ఆలస్యం అవుతుంది. బీటెక్ కు సంబంధించిన ప్రవేశాల ప్రక్రియ పూర్తి అయిన తరువాత మిగతా ప్రవేశాలు చెయ్యాలని గత ప్రభుత్వంలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసా నాయకులు శివ కుమార్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు ఆర్థిక సాయం అందించిన పట్టణ అధ్యక్షులు ఎంకే చౌదరి

**గుత్తి సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి పట్టణ 16వ వార్డ్ నందు నివాసం ఉంటున్నటువంటి లక్ష్మయ్య అనే వ్యక్తి ఆర్థిక కారణాలతో ఆత్మహత్య చేసుకోవడం జరిగినది ఈ విషయం తెలుసుకున్న గుత్తి పట్టణ అధ్యక్షులు ఎంకే చౌదరి, 16వ వార్డ్ ఇంచార్జ్ సరోజ వారి స్వగృహానికి వెళ్లి లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అలాగే గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వారి తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ వారి ఆదేశాల మేరకు లక్ష్మయ్య కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు అలాగే వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని తెలియజేశారు...



# బి.ఎస్.పి పార్టీ ఆధ్వర్యంలో దళిత రణభేరి పోస్టర్లు విడుదల




**గుత్తి సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నందు బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో దళిత రణభేరి పోస్టర్లు విడుదల చేయడం జరిగినది ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఈనెల 24వ తేదీ విజయవాడలో జరగబోయే దళిత రణభేరి కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలు రావాలని పిలుపునిచ్చిన బీఎస్పీ పార్టీ గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ విజయ్ చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో గుత్తి బి ఎస్ పి పార్టీ ఇన్చార్జ్ కొండయ్య బండల రామాంజనేయులు రమేష్ సంజీవ ఓబులేష్ విజయ్ రంగస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బి గ్రౌండ్ కు రాయలసీమ క్రికెట్ మైదానం

## ఏడిసిఏ అనుష కు సత్కారం

## మాంచో ఫెర్రర్ చేతులు మీదుగా రూ.లక్ష చెక్కు అందజేత







**అనంతపురం (స్పోర్ట్స్), సెప్టెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):**అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో శనివారం రాయలసీమ క్రికెట్ మైదానాన్ని ఆర్ డి టి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ అధికారికంగా ప్రారంభించారు. ముందుగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్కు సీనియర్ క్రీడాకారులు , సభ్యులతో కలిసి మాంచో ఫెర్రర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ క్రీడాకారులు ఒక మ్యాచ్ ఆడారు. మైదానం నామకరణ సందర్భంగా అనేక మంది సీనియర్ క్రీడాకారులు పాల్గొనడంతో ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతపురం క్రికెట్ మైదానం నుండి భారత క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఏకైక క్రీడాకారిణి అనుష అని పేర్కొన్నారు. ఆమె అంకితభావం, కృషితో తమ లక్ష్యాలను విజయవంతంగా సాధించిందన్నారు. జిల్లాలో క్రికెట్ అభివృద్ధిని ప్రోత్సహించడానికి సీనియర్ క్రీడాకారులు చొరవ చూపాలని ఆయన కోరారు. దీంతో రెండు వికెట్ మైదానాలకు గాను ఏ గ్రౌండ్ కు అనంతపురం క్రికెట్ మైదానం అని బి గ్రౌండ్ కు రాయలసీమ క్రికెట్ మైదానం అని నామకరణం చేశారు. క్రికెట్ లో ప్రతిభ కనపరిచి ముందుకు దూసుకెళ్తున్న ఆమెను ఆర్ డి టి ఎంతో ప్రోత్సహించిందని తెలిపారు. ఎంతో సహాయ సహకారాలు అందించిన ఆర్ డి టి సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ నామకరణ వేడుకను ఘనంగా ప్రారంభించామని ఏడిసిఏ అధ్యక్షుడు పి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ క్రీడాకారులు, సభ్యులు, మాజీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాంచో ఫెర్రర్ చేతులు మీదుగా అనూష కు రూ.లక్ష చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రంజి క్రికెటర్లు, డి .సురేష్, షావుద్దీన్, ప్రసాద్ రెడ్డి, టీవీ చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు బీజేపీ నాయకులు

## ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14రిపబ్లిక్ న్యూస్**

నారాయణ ఖేడ్ నియోజకవర్గం లో,భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈనెల 16న నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, జిల్లా కార్యదర్శులు రాజు రాథోడ్, అరుణ్ రాజ్, మండల, పట్టణ అధ్యక్షులు దశరథ్, రాజగౌడ్, శంకర్ పాటిల్, రాజశేఖర్ పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, మోదీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.





# నందిగామలో చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జగన్మోహనరావు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్13 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ పట్టణంలోని ఆర్.ఎస్.గార్డెన్ లో ఫోటోగ్రాఫర్ రఘు కుమార్తె నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం రఘు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ సౌభాగ్యశాలి బాలికకు ఆశీస్సులు అందించారు.



# పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ ఆధ్వర్యంలో ఇద్దరు పేద విద్యార్థులకు రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు.అనాసాగరం గ్రామానికి చెందిన పోలా గోపి శ్రీనివాస్ (బీటెక్ ఫస్ట్ ఇయర్), తోటచర్ల గ్రామానికి చెందిన పా.పట్ల పూజిత (ఫిజియోథెరపీ విద్యార్థిని)లకు ఈ సహాయం అందజేశారు.
నందిగామ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాలేపాటి ప్రసాద్, తొర్లికొండ సీతారామయ్య సౌజన్యంతో విద్యార్థులకు సహాయం అందజేశారు.
చదువు మీద శ్రద్ధగల, ప్రతిభా వంతులైన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ సహాయం వారి భవిష్యత్తుకు తోడ్పడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మందడపు సీతారామయ్య, మారం సత్యనారాయణ, గోపు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, ఆర్.ఎల్. నరసింహారావు, పబ్బతి నరేంద్ర, కడియాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో వివాహాలపై ప్రత్యేక దృష్టి - కలెక్టర్ లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్13 (రిపబ్లిక్ న్యూస్)**




ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ తెలిపారు ఆలయాల్లో జరిగే ప్రతి వివాహం తప్పని సరిగా రిజిస్టర్ కావాలని, బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని.వాసవ్య మహిళా మండలి, జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ సంస్థల భాగస్వామ్యంతో శనివారం కలెక్టర్ కార్యాలయ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మత పెద్దలు, ఆలయాధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది.
కలెక్టర్ మాట్లాడుతూ %-% ప్రతి ఆలయంలో వివాహానికి అర్హత వయస్సు, వయసు ధ్రువీకరణ పత్రాలు, చట్ట నియమాలు తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేయాలని, ఈవోలు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు.బాల్య వివాహాలపై ఫిర్యాదులకు 112 చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా నమూనా పోస్టర్లను ఆవిష్కరించారు.సమావేశంలో వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా.బి.కీర్తి, ఎండోమెంట్ ఏసీ షణ్ముఖ నటరాజన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# నందిగామ బస్టాండ్ దుస్థితి

## స్పందన లేని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు?




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్13 (రిపబ్లిక్ న్యూస్)**
ఒకప్పుడు రద్దీగా, కిటకిటలాడే నందిగామ బస్టాండ్ నేడు అందవికారంగా మారింది.బయట రోడ్డునుంచి బస్టాండ్ లోకి ప్రవేశించాలంటే దుర్వాసన, బురద తప్ప వేరేం కనిపించడం లేదు. వర్షాల ప్రభావంతో మరింత అపరిశుభ్రంగా మారిన ఈ ప్రాంతం ప్రజలకు అసహనాన్ని కలిగిస్తోంది. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు ఉపయోగించే ఈ బస్టాండ్‌పై అధికారులు నిర్లక్ష్యం వహించడాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "స్వచ్ఛ భారత్ కార్యక్రమం నందిగామ ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ కు వర్తించదా?" అని ప్రయాణికులు మండిపడుతున్నారు.ప్రజలు కోరుతున్నది ఒక్కటే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

# చైతన్యలో ఉత్సహాంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు-పాల్గొన్న కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి**







**తాండూరు సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు తులసి గార్డెనల్ లో ఉత్సహాంగా నిర్వహించారు. ఫ్రెషర్స్ వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్బంగా కళాశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకోవాలన్నారు. విద్యార్థులు ఏర్పరుచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా చైతన్య కళాశాల విద్యను అందిస్తోందని తెలిపారు. ప్రేమ పేరుతో ఎవరు ఇబ్బందులకు గురికాకూడదన్నారు. తల్లిదండ్రులను మోసం చెయ్యకుండా ఉండాలని సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కాలేజీకి, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగ్జీవన్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ లో లోక్ అదాలత్

## : 482 కేసులు రాజీ మార్గంలో పరిష్కారం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**సెప్టెంబర్ 14రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నారాయణఖేడ్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మంథని శ్రీధర్ మాట్లాడుతూ, 482 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. కక్షిదారులు రాజీ మార్గంతో కేసులను పరిష్కరించుకోవాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భోజిరెడ్డి, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలి

**- కలెక్టర్ జి.లక్ష్మీశ**

**భక్తులకు ఏమాత్రం అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**నిర్లక్ష్యం కనిపిస్తే ఇంజనీరింగ్ అధికారులదే బాధ్యత**

**నాలుగు గంటలపాటు ఇంద్రకీలాద్రి పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

**ఆకస్మిక తనిఖీల్లో అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం**





**విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్13 (రిపబ్లిక్ న్యూస్)**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణా లతో ఉండాలని, భక్తుల సౌకర్యా ల పట్ల ఎలాంటి లోటుపాట్లు కనిపించకూడదని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం కలిగితే, ఏర్పాట్లలో అలసత్వం కనబడితే ఇంజనీరింగ్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 22వ తేదీన ప్రారంభం కానున్న దసరా ఉత్సవాల ఏర్పాట్లను శనివారం ఉదయం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన తనిఖీలు సుమారు నాలుగు గంటలపాటు సాగాయి. ఇంద్రకీలాద్రి, పరిసర ప్రాంతాల్లో ప్రతి విభాగం ఏర్పాట్లను కలెక్టర్ వ్యక్తిగతంగా పరిశీలించారు.
క్యూలైన్లు, ప్రసాదాల తయారీ, తాగునీటి సరఫరా, ప్రత్యేక పూజా కార్యక్రమాల ప్రదేశాలు మొదలైన వాటిని సమీక్షించారు. ఘాట్ రోడ్ నుండి రాజగోపురం వరకు ఏర్పాటు చేసిన క్యూ లైన్లలో ఇనుప పైపుల వద్ద భక్తులకు ఇబ్బంది కలగకుండా కచ్చితంగా క్లాత్ చుట్టాలని సూచించారు. షెడ్లు ఎత్తుగా, అందంగా అమర్చాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం మునిసిపల్ కార్పొరేషన్ సహకారంతో స్నాన ఘట్టాలు, మరుగుదొడ్లు, శుభ్రత నిర్వహణలో లోటుపాట్లేకుండా తగిన సిబ్బంది నియమించాలని సూచించారు. తాగునీరు, మజ్జిగ, పాలు, బిస్కెట్లు తదితరాలను భక్తులకు పంపిణీ చేయాలని కూడా ఆదేశించారు."సాంప్రదాయం ప్రతిఫలించేలా, భక్తి భావం ఉప్పొంగేలా ఉత్సవాల వాతావరణం ఉండాలి. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ, అన్ని సౌకర్యాలను కల్పిస్తాం" అని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.భక్తుల ప్రవేశ ద్వారాలు, బయటకు వెళ్లే మార్గాలు సక్రమంగా ఉండాలని, ఆధ్యాత్మిక శోభ ప్రతిబింబించేలా అలంకరణలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట ఆలయ కార్య నిర్వహణ అధికారి శీనా నాయక్, పోలీస్ అధికారులు రామకృష్ణ, దుర్గారావు, ఆలయ ఇంజనీర్లు కేవీఎస్ఆర్ కోటేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల పిపిపి లీజు నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలి.

**పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు రఫీ డిమాండ్**



**నంద్యాల, సెప్టెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 4, 2025న చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో 17 కొత్త వైద్య కళాశాలలలో పదింటిని పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించడం ఆందోళనకరం. ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కళాశాలలను 33 సంవత్సరాల లీజుకు ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం ద్వారా 1500 ఎంబీబీఎస్ సీట్లు ప్రభావితమవుతాయి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ కోటాను 50% తగ్గించి, 50% సీట్లను మార్కెట్ రేట్లతో విక్రయించడం వల్ల ఫీజులు అమాంతం పెరుగుతున్నాయి. జగన్ ప్రభుత్వం నాబార్డ్ నిధులతో 8500 కోట్లతో 17 కళాశాలల నిర్మాణానికి చొరవ తీసుకున్నప్పటికీ, 2023లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 5 కళాశాలలు మాత్రమే ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం 2024లో పులివెందులను తిరస్కరించి, 80% నిర్మాణం పూర్తైన 10 కళాశాలల్లో ఎంబిబిఎస్ సీట్లను రద్దు చేయమని ఎన్ఎంసికి లేఖ రాసింది. ఇది పేద విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం జీవో 107, 108 ద్వారా సెల్ఫ్-ఫైనాన్స్ కోటాను ప్రవేశపెట్టి, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసింది. యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ఈ జీవోలను 100 రోజుల్లో రద్దు చేసి, 100% సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలు నీటిబుడగలయ్యాయి.
2027-28 నాటికి మదనపల్లె, ఆదోని, మార్కాపురం, పులివెందుల కళాశాలలను పిపిపిలో ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఫీజులు ఏడాదికి 8 లక్షల వరకు, ఎంబిబిఎస్ కోర్సుకు అరకోటి రూపాయల వరకు ఖర్చవుతాయి. అదే ప్రభుత్వ కళాశాలలైతే 5 లక్షలతో సరిపోతుంది. ప్రభుత్వం పారదర్శకత లేకుండా, కన్సల్టెన్సీల ద్వారా కళాశాలలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలు పన్నుతోంది. చిత్తూరులో అపోలో సంస్థ ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగిస్తూ కొత్త ఆసుపత్రి నిర్మించకపోవడం, ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఫీజులతో అరకొర వైద్యం అందడం సామాన్యులకు నష్టం కలిగిస్తోంది.
ఈ పిపిపి మోడల్ విస్తరిస్తే అన్ని ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ప్రమాదం ఉంది. పీడీఎస్యూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం ఈ నిర్ణయాలను ఖండిస్తూ 10 కళాశాలల పిపిపి నిర్ణయాన్ని ఉపసంహరించాలని, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించే నిర్ణయాన్ని రద్దు చేయాలని, జీవో 107, 108ను రద్దు చేసి 100% సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేయాలని, 17 కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది.

# జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అనంతపురం (ప్రతినిధి), సెప్టెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. గత కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయా శాఖల పరిధిలో వచ్చిన సమస్యలకు సంబంధించిన వివరాలను తెలపాలన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తే తప్ప పరిష్కారం కాదు అనే సమస్యలను తెలపాలని సూచించారు. జిల్లాలో యూరియాకు సంబంధించి రోజు ఎంత డిమాండ్ ఉంది, ప్రస్తుతం సాగు జరుగుతోందా, రోజు ఎంత అవసరమవుతుంది, రైతు సేవ కేంద్రాలు పిఎసిఎస్ సొసైటీల ద్వారా యూరియాను అందిస్తున్నారా, వ్యవసాయ, ఉద్యాన శాఖల పరిధిలో సచివాలయాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ఎంతమంది ఉన్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సత్యసాయి త్రాగునీటి పథకంకు సంబంధించిన సమస్యలు ఏమున్నాయి, ప్రస్తుతం అమలు జరుగుతోందా అంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన నోట్స్ శనివారంలోపు తయారుచేసి ఆయా శాఖల అధికారులు అందించాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, సీపీఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ నాగరాజు నాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎన్ఐసి డీఐవో రవిశంకర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డీడి ఉమాదేవి, ఏటీఎంఐపి పిడి రఘునాథ్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మనాయక్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఐసిడిఎస్ పిడి నాగమణి, జిల్లా మిషన్ వాత్సల్య %ం% మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పెండింగ్ జీతాలు చెల్లించాలి

**కంగ్టి ఎంపీడీవో -ఎంపీఓ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేస్ నమోదు చేయాలి**

**గత నాలుగు నెలల నుండి పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లో రాజీవ్ చౌక్ వద్ద నిరసన చేయడం జరిగింది**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13రిపబ్లిక్ న్యూస్** ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు నర్సింలు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలల నుండి వేతనాలు రాకపోవడంతో కుటుంబం పోషించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రస్తుతం దసరా పండగ ఉందని సరుకులు బట్టలు తెచ్చుకుంటామని గ్రామ పంచాయతీ కార్యదర్శుల కు కార్మికులు అడిగితే ప్రభుత్వం ఎప్పుడు వేస్తే అప్పుడు ఇస్తామని చెప్తున్నారని మరి మా పిల్లలకు బట్టలు ఏం తెచ్చుకోవాలి పండగ ఏం చేసుకోవాలని కార్మికులు ప్రశ్నిస్తే సమాధానం లేదని అన్నారుఇప్పటికైనా ప్రభుత్వం చిన్న ఉద్యోగస్తులకు జీతాలు అప్పడం సరైంది కాదని కార్మికులు పనిచేస్తేనే గ్రామాలు తల తల లాడుతున్నాయని శుభ్రం చేయకపోతే గ్రామాల్లో ఉన్న ప్రజలు రోగాల బారిన పడతారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని అలాగే వారికి ప్రతినెల సభ్యులు సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు అలాగే కంగ్టి కార్మికులపై దురుసుగా ప్రవర్తించిన ఎంపీడీవో ఎంపీఓలపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు అలాగే కంగ్టి మండల పరిధిలో వివిధ గ్రామాలకు సంబంధించిన గ్రామ కార్యదర్శిలు కార్మికులకు బెదిరింపులకుపాల్పడుతున్నారని కార్మికులపై కార్యదర్శులు బెదిరింపులకు పాల్పడితే వారి పైన కూడా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని 'అన్నారు.పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని లేనియెడల ఉద్యమాలు చేపడతామని అన్నారు.సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ నాయకులు సతీష్ సంతోష్ కార్మికులు అంజయ్య బాలప్ప లక్ష్మయ్య అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షులు కాన్సిరాం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు సంతోష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాణకోటికి జీవనాధారం చెట్లే

**- సుమలత, ఎస్వో కస్తూరిబా పాఠశాల చెన్నూరు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ప్రాణకోటికి జీవనాధారం చెట్లేనని చెన్నూరు కస్తూరిబా ఎస్వో సుమలత అన్నారు. శనివారం రోజున ఏక్ పేడ్ మాకే నామ్ అనే కార్యక్రమం పాఠశాలలో నిర్వహించి మొక్కలు నాటారు. విద్యార్థినీలు మొక్కలో తల్లిని చూసుకోవాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టి, విద్యార్థినీల తల్లులతో కలిసి మొక్కలు నాటించగా వారు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని ఆమె తెలిపారు. దాదాపు 30 మొక్కలను జిపిఎస్ యాప్ లో అప్లోడ్ చేశామని, నాటిన ప్రతి మొక్కను విద్యార్థినిలే రక్షించాలని సుమలత సూచించారు.

## పెద్ద సంఖ్యలో సత్య ప్రమాణాలతో నిండిన రాజనాలబండ





**చౌడేపల్లి సెప్టెంబరు 13 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలంలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల వల్ల పై శనివారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే సత్య ప్రమాణాలు జోరుగా కొనసాగించారు. టిటిడి టెంపుల్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో ప్రధాని అర్చకులు కృష్ణమూర్తిచే ప్రసన్నాంజనేయ స్వామి మరియు లక్ష్మీనరసింహస్వామికి విశేష పూజ నిర్వహించారు. తర్వాత చిత్తూరు, బంగారుపాళ్యం, బి.కొత్తకోట, నిమ్మనపల్లి మండలంలోని బండ్లపై గ్రామాల నుంచి ప్రమాణాలకు హాజరయ్యారు. కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. గత వారంలో ప్రమాణాలు వచ్చిన వారికి ప్రమాణాలు చేయకమునుపే అక్షరాల 50 వేల రూపాయలు తిరిగి పొందినట్టు టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ తెలియజేశారు. ఈ క్రమంలో భక్తుల ఆలయాన్ని దర్శించి ఆంజనేయ స్వామికి ప్రజల అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ద

# బాల్య వివాహాలను అరికట్టాలి

**- బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రతిఒక్కరు సహకరించాలి**

**- బాల్య వివాహాలతో అమ్మాయి జీవితంలో ఎన్నో అనర్థాలు వస్తాయి**

**- సాధన ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్**







**తాండూరు:లిసెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** బాల్యవివాహాలతో అమ్మాయిల జీవితాల్లో ఎన్నో అనర్థాలు వస్తాయని సాధన ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్ అన్నారు. శనివారం తాండూరు పరిధిలోని శ్రీ బావిగీ భద్రేశ్వర స్వామి, శ్రీ కాళికామాత, కోకట్ శ్రీ సాయిబాబా మందిరం, భూకైలాస్ దేవస్థానంలో బాల్య వివాహాలను నిర్మూలించాలని పురోహితులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రమేశ్ యాదవ్ మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలించడానికి పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు సహకరించాలని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా అమ్మాయి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత చెందక భవిష్యత్తులో వారి జీవితంలో ఎన్నో రకాల నష్టాలు జరుగుతాయని చెప్పారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ వయసు దాటిన తర్వాతనే వివాహాలు చేయాలని స్పష్టం చేశారు. సమాజంలో బాల్య వివాహాలు జరిగితే చైల్డ్‌లైన్ 1098, పోలీస్ శాఖ 100 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సంస్థ ప్రతినిధులు నర్సింహులు, గుమ్మడి రమేష్, రోజా, శ్రీనివాస్ రెడ్డి, పురోహితులు కిరణ్, తిరుమలరావు, నర్సింహులు, జగదీశ్వర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# హిందీ దివస్ వేడుకలు

**రాయికల్ పట్టణం సెప్టెంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాయికల్ లో భారత రాజ్యాంగం హిందీని అధికారిక భాషగా స్వీకరించిన రోజున, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న నిర్వహించే హిందీ భాషా దినోత్సవం ఈ సంవత్సరం కూడా ముందుగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, మా పాఠశాల విద్యార్థులలో హిందీ భాషపై ఆసక్తిని, గౌరవాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహించింది. ఈ వేడుకల్లో భాగంగా, విద్యార్థులు, పద్య పఠనం, నాటకాలు, పాటలు, హిందీలో ప్రసంగాలు, నృత్యాలు, ప్రాజెక్టు వర్క్ లో వంటివి చేయడం జరిగింది. ముఖ్యంగా, విద్యార్థులు తమ హిందీ భాషా జ్ఞానాన్ని ప్రదర్శించడానికి, రోజువారీ జీవితంలో హిందీ భాష వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యకలాపాలు దోహదపడ్డాయి. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా మా పాఠశాల డైరెక్టర్ గారు జూపల్లి తిరుపతిరావు, మాట్లాడుతూ, “మా విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యతను, దాని సంస్కృతిని అర్థం చేసుకోవాలన్నదే మా ఉద్దేశ్యం. ప్రతి విద్యార్థి హిందీని తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకుని, దాన్ని గౌరవించాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొని, ఈ వేడుకలను విజయవంతం చేశారు.



## రాయికల్ యువకుడికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా నియామక పత్రం అందజేత

**రాయికల్ సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణనికి చెందిన బొద్దుల శివ కుమార్ అనే వ్యక్తి కి జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను జి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి శనివారం రోజు హైదరాబాద్ గాంధీభవన్ లో జగిత్యాల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లాలో రాయికల్ యువకుడిక్ పదవి దక్కడం చాలా సంతోషకరమైన విషయం అని రాయికల్ పట్టణ మరియు మండల్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వినూత్న రెడ్డి జగిత్యాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్, ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు



## కరపత్రం విడుదల మహిళ కార్యవర్గం ఎన్నిక

**రాయికల్ పట్టణం సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
సంఘమిత్ర(శివాజీ) మహిళ యూత్అధ్యక్షురాలిగా: ఎద్దండి నివేదిత రెడ్డి ఉపాధ్యక్షురాలిగా: పాతూరి కావ్య రెడ్డి కోశాధికారిని: బోడుగం భావన రెడ్డిప్రధాన కార్యదర్శిని: కొయ్యడి సనజ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది.. మరియు కార్యవర్గ సభ్యులుగా పాతూరి వనజరెడ్డి,జిల్లాల భాగ్యరెడ్డి,కుంబాల అక్షర రెడ్డి నాగిరెడ్డి స్వప్న రెడ్డి,ఎద్ధండి మమత రెడ్డి,ఎద్ధండి సుష్మిత రెడ్డి,తురగ రోజ రెడ్డి,కుర్మ కవితరెడ్డి,పిన్ రెడ్డి మంజుల రెడ్డి, పటేల్ రమా రెడ్డి,బేతి మానస రెడ్డి లను ఎన్నుకున్నారు



# జపాలి హనుమాన్ దర్శనం జన్మ పాప వినాశనం

**రాయికల్ రురల్ సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న వారు ఆ తిరుమలకు ఐదు కిలోమీటర్ల దూరంలోనే ఉన్న జపాలి ఆంజనేయ స్వామి దర్శనం చేసుకుంటే జన్మ పాపాలు నశిస్తాయని పురాణాలలో పేర్కొన్నారని రాయికల్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం శనివారం ఉదయం జపాలి సందర్శించిన ఆయన జపాలి విశేషాలు తెలియజేశారు
జపాలి....... దట్టమైన అటవీ ప్రాంతంలో.... ఏపుగా పెరిగిన వృక్ష సంపదతో చుట్టూ చక్కని జలపాతాలతో..... దివ్య తీర్థాలతో...... పక్షుల కిలకిల రావాల తో.... బెట్లుఉడుతల ఉయ్యాలాటలతో దివ్య సుగంధాలతో... ఔషధీ మూలికల సంపదతో...... కారణ జన్ముల కర, పాద స్పర్శ తో.. తిరుమలకు సుమారు 5 కిలో మీటర్ల దూరంలో, పాపవినాశనం వెళ్ళే దారిలో ఉన్న ఒక సుందర చారిత్రాత్మక హనుమాన్ దివ్య తీర్థరాజం జపాలి ప్రసిద్ధ హనుమ క్షేత్రమని మహేశ్వర శర్మ వివరించారు స్థలపురాణం ప్రకారం 33 కోట్ల దేవతల ప్రార్థన పై శ్రీ మహావిష్ణువు, రామావతారమును దాల్చినపుడు, రుద్రుడు శ్రీరామ దూతగా, అన్ని శక్తులతో, దేవతలందరితో కలసి వానర రూపంలో అవతరించుటకు నిశ్చయించుకొనెను. అప్పుడు జపాలి అనే మహర్షి హనుమంతుని అవతారానికి ముందే ఆ రూపాన్ని ప్రసన్నము గావించుకొనుటకు, ఎన్నో ప్రదేశములలో తపస్సు చేసుకుంటూ కడకు శ్రీ వేంకటాచలము (తిరుమల ) లో జప, హోమము చేయసాగెను. అతని భక్తికి మెచ్చి భగవంతుడు తన యొక్క రాబోవు హనుమంతుని రూపాన్ని (ప్రస్తుతం వున్న, సిందూర కవచం లేని రూపాన్ని) స్వయంభువుగా అవతరించి చూపెను. జపం వల్ల అవతరించినందున ఈ స్థలం జపాలి అయ్యింది. అప్పుడు అన్ని తీర్థరాజములు వచ్చి చేరినందువల్ల జపాలి తీర్థం అని పేర్కొన్నారు .ఇక్కడికి అతి సమీపంలోని ఆకాశగంగలో అంజనాదేవి తపమాచరించి ఆంజనేయ



అవతారమునకు సంకల్పించింది. హనుమంతుని కొరకు ఆదిశేషుడు కూడా పర్వతముగా మారి బ్రహ్మచర్యాన్ని పాటిస్తున్నట్లున్నది. అలా మారిన శేషగిరి పై శ్రీ వెంకటేశ్వర స్వామి తన అభయ హస్తములతో చరణ దాసుడైన హనుమంతుని చూపుతున్నట్లు ఆర్చావతారంగా నిలిచెను. అయోధ్య కాండలో జపాలి ఋషి తన యొక్క ధర్మ విరుద్ధమైన మాటలకు వాక్కు దోషాన్ని మూటగట్టుకొని, జపాలి తీర్థములో తపస్సు చేసి రామగుండము లో స్నానమాచరించి వాక్కు దోష విముక్తుడయ్యెను. శ్రీరామ చంద్రుడు రావణుని సంహరించి అయోధ్య వెడుతూ సతీ సమేతంగా ఈ తీర్థములోనే స్నానమాచరించెను. అందుకు ప్రతీకగా శ్రీరాముడు స్నానమాచరించిన తీర్థమును రామగుండం, సీతామాత స్నానమాచరించిన తీర్థమును సీతాగుండమనే పేర్లతో అలరారుతున్నవి. భక్త ధృవుడు మొట్టమొదట ఇచ్చోటనే తపమాచరించి, భగవత్ సాక్షాత్కారాన్ని పొంది ధ్రువతార యై ఆకాశాన వెలుగొందుచున్నది. ఇందుకు ప్రతీకగా నేటికి ధ్రువతార అనేక ఔషధీ గుణములతో నిరంతరాయంగా ప్రవహించుచూ ధ్రువ తీర్థమనే పేరుతో ప్రసిద్ధి చెందినది. ఈ నీటిని ఆజనేయస్వామి వారి నిత్య కైంకర్యాలకు వాడటం జరుగుచున్నదని అర్చకులు తెలిపారు పంచమహాపాతకములు, భూతప్రేత, పిశాచాది బాధలు బ్రాహ్మణత్వం కోల్పోయినవారు, బ్రహ్మ రాక్షసి పట్టినవారు, ఈ తీర్థములో స్నానమాచరించటం వలన కష్టాలు తీరుతాయని స్కాంద పురాణములోని వెంకటాచల మహత్యములో చెప్పారని మహేశ్వర శర్మ వివరించారు . ఎటువంటి కష్టమైనా, స్నానము చేసి తడి బట్టలతో గుడి చుట్టూ ప్రదక్షిణములు చేసినచో తప్పక కష్టములు తీరుతాయని భక్తులు విశ్వసిస్తారు . జన్మ శని కలవారు వారి పుట్టిన రోజున స్వామి వారికి పూజ మరియు అభిషేకము చేస్తే శనిగ్రహము వల్ల కలిగే అనేకానేక విపత్తులు తొలగి పోతాయని ఇక్కడి చెపుతుంటారు . శ్రీశ్రీశ్రీ హథీరాం జీ బావాజీ ఇక్కడే తిరుగుతూ తపస్సు చేసుకుంటూ బాలాజి కృపకు పాత్రులయ్యారు. ప్రస్తుతం ఈ స్థలం మహంతు శ్రీశ్రీశ్రీ 108 అర్జునదాస్ జీ గారి పర్యవేక్షణలో ఉన్నది. పూజారి శ్రీ రామ్ దాస్ బాలాజీఎన్నో సంవత్సరాల క్రితం ఇక్కడికి విచ్చేసి సరైన దారులు, వసతులు లేని సమయం నుంచి శ్రీ జపాలి హనుమాను కొలుస్తు ఆంజనేయస్వామి ప్రభావాన్ని భక్తులకు తెలియజేస్తూ సేవ చేయుచున్నారని స్థానికులు తెలిపారు. ఈ చోటు ఎందరో మహాత్ములు, సాధువులు, యోగులు, సిద్ధి పొందిన చోటు. దేవతలు నడయాడిన చోటు. ఇంకా ఎన్నో లీలా విశేషాలకు, అశోక వనంలోని సీతమ్మ వారిని సంతోష పరచినట్లు, ఎందరో జీవితాలలో ఆనందాలను నింపుతున్న చోటు. చాలామంది స్వామి వారి భక్తులు నేడు ఎంతో ఉన్నత స్థానములలో ఉన్నారని ప్రతీతి.జపాలి ఆంజనేయ స్వామి దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతారని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు .

# స్థానిక సంస్థల ఎన్నికలలో సిరికొండ మండలం నుండి ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్, స్థానాలను ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇస్తాము

**మండల అధ్యక్షుడు షేక్. ఇమామ్. కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రం - ఇచ్చేది కాంగ్రెస్ తెచ్చేది కాంగ్రెస్.**

**సిరికొండ మండలంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పండగ జరుగుతున్నది.**

**సిరికొండ 13 సెప్టెంబర్( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్.ఇమామ్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం డీజేలు పెట్టి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి బోథ్ నియోజకవర్గం ఎమ్మెల్యే అనిల్. జాదవ్ వివిధ రకాల పనులకు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసి వెళ్లడం జరిగింది.మరియు గతంలో మూడు నెలల క్రితం సిరికొండకు వచ్చి ఎస్సీ సబ్ ప్లాన్ కింద సిసి రోడ్లకు అంగన్వాడి భవనానికి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. కానీ ఆ పనులు ఇప్పటిదాకా మొదలు కాలేదు మరి గత రెండు రోజుల క్రితం మీరు సిరికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఒక కోటి 20 లక్షల పనులను ఎప్పుడు మొదలు పెడతారు. గతంలో బి ఆర్ఎస్ పెండింగ్ చేసిన పనులకు కూడా నేటి ప్రజా ప్రభుత్వం డబ్బులను విడుదల చేసింది.గత పది సంవత్సరాలు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలలలోనే అభివృద్ధి పనులు చేపట్టింది.ఎస్సీ,ఎస్టి,బిసి, మైనారిటీ అన్ని రంగాల ప్రజల అండగా కాంగ్రెస్ ప్రభుత్వము హయాములోని ఆనందంగా ఉన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డ్, ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు, పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ,




200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళల కొరకు ఫ్రీ బస్సు, రైతన్నల కోసం రుణమాఫీ, మహిళలను కోటీశ్వరులు చేయాలని దృఢ సంకల్పంతో వడ్డీ లేని రుణాలు, ఇవన్నీ సంక్షేమ పథకాలు సిరికొండ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కనిపించడం లేదా అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రం లాంటిది పిల్ల కాలువలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి, అలాగే కాంగ్రెస్ పార్టీలోకి కార్యకర్తలు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు. కానీ కాంగ్రెస్ పార్టీలో నిలకడగా ఉన్న వారిని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపిటిసిలుగా, జెడ్పిటిసి, సర్పంచులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడతామని,సిరికొండ గ్రామంలో 38 ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. దాన్ని కూడా బి ఆర్ ఎస్ నాయకులు మేము తీసుకు వచ్చాము అని చెప్పుకోవడం ఎంత విడ్డూరం.గత పది సంవత్సరాల్లో మీరు ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారు,ఎంతవరకు పూర్తి చేశారు.ఇంకా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 8 అసంపూర్తిగా ఉన్నాయి. అప్పట్లోనే వాటిని ఎందుకు పూర్తి చేయలేదు. సిరికొండ ప్రజలు అందరూ అందరి పనులను గమనిస్తూ ఉన్నారు. ఇంకా పది సంవత్సరాలు అయిన కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది.సిరికొండ మండల ప్రజలు చాలా చైతన్యవంతులు వాస్తవాలు వారికి తెలుసు అని ఆయన అన్నారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్.ఇమామ్,వర్కింగ్ ప్రెసిడెంట్ పెందూర్.అనిల్ కుమార్, మాజీ జెడ్పిటిసి కుమ్ర.చంద్రకళ రఘురాం, మాజీ పొన్న ఎంపిటిసి బగునూరే.మాధవ్ పటేల్, మైనార్టీ చైర్మన్ ఎండీ.రంజాన్ ఏఎంసి డైరెక్టర్స్ ప్రకాష్,రాజు, ,సీనియర్ నాయకులు షేక్.ఇమామ్, కంచం లక్ష్మణ్, సోంపల్లి నాయకులు ఈశ్వర్,రషీద్,జేల్ల.సతీష్, బొడ్డు.దత్తు, సాజిద్,షేక్.రహీం,మానిక్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింధు కాలేజ్ లో ఉత్సహాంగా మెలాంజ్ వేడుకలు

**ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు**

**బాలికలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసే లక్ష్యం ఉండాలి**

**సింధు కళాశాల ఫౌండర్ రంగారావు**









**తాండూరు సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
బాలికలను గ్రాడ్యుయేషన్ చదివే వరకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆ గ్రాడ్యుయేషన్ కోసం విద్యార్థినులు కూడా పోటీపడి చదవాలని సింధు జూనియర్ కళాశాల ఫౌండర్ రంగారావు పేర్కొన్నారు శనివారం తాండూరు పట్టణంలోని ఎంపీటీ ఫంక్షన్ హాల్ నందు ఫ్రెషర్స్ డే వేడుకలను మెలాంజ్ పేరుతో ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు వివిధ ఆటపాటల సినీ గేయాలతో నృత్య ప్రదర్శనలు చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఫౌండర్ రంగారావు, కరస్పాండెంట్ విజయ దేవి,ప్రిన్సిపాల్ సంగీత మాట్లాడుతూ..బాలికలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. గతంలో బాలికలు చదవాలంటే తాండూర్ లో కాలేజీ ఉండేది కాదని అన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సింధు బాలికల కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు విద్యార్థులు విజయోత్సవాలు ర్యాంకులు పొందారని అన్నారు. బాలికలు గ్రాడ్యుయేషన్ కచ్చితంగా పూర్తి చేయాలని అందుకు తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ చేయటం వల్ల ఉన్నత శిఖరాలను అధిరోహించడం జరుగుతుందని దానిని ఎవరు ఆపలేరని అన్నారు అందుకు ప్రతి ఒక్కరు అధ్యాపకులు చెప్పే విధంగా మంచి పేరుతో విద్యను అభ్యసించాలని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంసెట్



ఫలితాలలో ఉత్తమ ప్రతిభ మార్కులు సాధించిన విద్యార్థినులకు సన్మానించి సత్కరించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించన స్టేట్ లో ర్యాంకర్లుగా సాధించిన ఆఫ్రీన్ బిపిసి (993/1000) రూ.10000 నగదు ,రాష్ట్ర 5వ ర్యాంకర్ సాధించిన సఫూర సీఈసీ (984/1000) రూ 7500 నగదు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులున్నారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంసిర్గాపూర్ మండలం కద్పుల్ గ్రామానికి చెందిన సంజీవరావు గారు, గాలయ్య గారు మరియు పెద్ద కాజా మియా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారినీ పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, మాజీ సర్పంచ్ భూమ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్, నాయకులు సంగమేష్, హనుమంత్ రెడ్డి, రాజు, రాజ మల్లేష్, అమన్ సాబ్, నాగరాజు, రాములు, అబ్బు సాబ్, శ్రీశైలం, నాగభూషణం, అంజయ్య తదితరులు ఉన్నారు.



# కంపు కొడుతున్న చెన్నూరు బస్టాండ్

**- తప్పని పరిస్థితుల్లో ప్రజలు ప్రయాణాలు**
**- లక్షలాది రూపాయల ఆదాయం ఇస్తున్న ప్రయాణికులపై ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యం**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13. (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** చెన్నూరు సిపిఎం పార్టీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో చెన్నూర్ బస్టాండ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి బొడెంకీ చందు, ఏరియా కార్యదర్శి మాట్లాడుతూ..చెన్నూర్ బస్టాండ్ చెత్తా, చెదారాలు, మురికికుంటలతో అపరిశుభ్రంగా ఉంది. బాత్రూమ్ వెళ్ళాలన్న భరించరాని వాసన, బస్టాండ్ ఆవరణంలో చెత్త కుప్పలు, దుర్వాసనలో ప్రయాణికులు నిలబడే పరిస్థితి కూడా లేదు. బాగు చేయాల్సిన బాధ్యత ఆర్టీసీ యాజమాన్యం ఉన్న పట్టించుకోడం లేదు. ప్రజల ఇబ్బందులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నది. బస్టాండు ఆవరణంలో అపరిశుభ్రంగా, మురికి గుంటలు, కంపు వాసన వస్తుందని, దీనివల్ల ప్రయాణికులు అనారోగ్యానికి గురవుతున్నారని, బస్టాండ్ ఆవరణంలో పరిశుభ్రత పాటించాలని, లేని యెడల రాబోయే రోజులలో బస్టాండ్ ముందు ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సి ఉంటుందని తెలియజేస్తున్నము. అని తెలిపారు. ఆర్ టి సి సంస్థకు లక్షలాది రూపాయలు ఆదాయం ఇస్తున్న ప్రయాణికులపై యాజమాన్యం, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడనాడాలని డిమాండ్ చేస్తున్నము. తెలియజేసారారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఏరియా కమిటీ సభ్యులు సిడం సమ్మక్క, నాగజ్యోతి, బోండ్ల సరిత, కావేరి రవి, వీల్ తుమ్మ రేణుక, బోయిరి రమాదేవి, తాండ్ర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా శ్రీకర్ గౌడ్ నియామకం.



**ఆదిలాబాద్ 13 సెప్టెంబర్ ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** శనివారం రోజు గాంధీ భవన్ లో జరిగిన తెలంగాణా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి.శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జి ఖలీద్, కో ఇంచార్జిలు రోషిణి.జైస్వాల్, భవ్య,ఆదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా శ్రీకర్ గౌడ్ కి నియామక పత్రాన్ని అందించారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు.అనంతరం శ్రీకర్ గౌడ్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. దీనికి నిదర్శనం ఎంపీ ఎలక్షన్ లో బి.ఆర్.ఎస్ పార్టీకి గుండు సున్నా రావడం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను మెరుగు పరుచుకుంటేనే అనేక సంక్షేమ కార్య క్రమాలతో రైతులకు పెద్ద పీట వేస్తూ ముందుకు వెళుతుందన్నారు. గత సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేకే ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యావంతులైన యువత రేవంత్ రెడ్డి సర్కార్ కి జై కొడుతూ కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శాంతన్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సాయిచరణ్ గౌడ్, బోథ్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు బద్దం. పోతరెడ్డి, ఆదిలాబాద్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు నావేద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలకు కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్నటువంటి, జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని కోరుతూ.. పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఈరోజు రెండవ శనివారం ప్రభుత్వ సెలవు అయినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రోత్బలంతో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నడిపించడం పూర్తిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కడమే అని, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రభుత్వ పాఠశాల విద్యపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ, ప్రైవేటు పాఠశాలలకు ఇష్టారీతిగా వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ము కాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ జుమ్మిడి గోపాల్, జాగిరి రాజేష్, బచ్చలి ప్రవీణ్, వడ్లకొండ సంజయ్ మాదిగ, అభిరామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 70 కేసులు పరిష్కారం



**తాండూరు, సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఇందులో 70 కేసులు పరిష్కారం అయ్యాయి. న్యాయమూర్తి శివలీల, అడిషనల్ జడ్జీ అంబటి ప్రణయల ఆధ్వర్యంలో రాకీ కి వచ్చిన కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా న్యాయమూర్తి కక్షిదారులతో మాట్లాడి కేసులలో రాజీకి అంగీకరించడంతో పరిష్కరించారు. ఇందులో సీసీ ఎక్సైజ్ కేసులు 16, సీసీ కేసులు 21, ఎన్ఐ సీసీ కేసులు 2, ఓఎస్ కేసులు 2, క్రైమ్ కేసులు 15, ఇతర కేసుల 14 మొత్తం 70 కేసులు పరిష్కారం అయినట్లు కోర్టు ప్రతినిధులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పీపీ అన్వేష్ సింగ్. లోక్ అదాలత్ మెంబర్స్ మనోహర్ రావు, చంద్రశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు పినమోని శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయ అధికారులు, మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6 నెలలుగా మాకు జీతాలు లేవు!!

**నేషనల్ హైవే బీహార్ కార్మికుల నిరసన**

**ప్రజా ప్రతినిధులు, నాయకులు మాకు న్యాయం చేయాలి**






**తాండూరు సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** పొట్ట కుటి కోసం పనిచేయడానికి వలస కూలీలుగా మరి రోడ్డు నిర్మాణం కోసం కార్మికులుగా పనిచేస్తుంటే జీతం ఇవ్వడం లేదంటూ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ బీహార్ కార్మికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. శనివారం తాండూరు లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా సమీపంలో గల బీహార్ కార్మికులు నిరసన గళం విప్పరు. జీతాలు ఇచ్చేవరకు తాము పని చేయము అని సన్వర్స్ రైల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ గేట్ కు బోర్డు వేసి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బీహార్ కార్మికులు మాట్లాడుతూ తమకు సన్వర్స్ రైల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు జాతీయ రోడ్డు నిర్మాణం కోసం పనులు చేయించుకుంటూ ఇప్పటివరకు ఆరు నెలలుగా తమకు జీతాలు అందించడం లేదంటూ ఆరోపించారు. తాము పొట్ట కూటి కోసం వలస కార్మికులుగా మారి పనులు చేస్తుంటే ఈ కంపెనీ నిర్వాహకులు జీతాలు ఇవ్వడం లేదని, అలాగే కుడు కోసం అడుగుతే ఏదో కొంత నగదు పారేసి చులకనగా చూస్తున్నారని ఆరోపించారు. సుమారు 18 మంది కార్మికులకు గత 6 నెలలుగా జీతాలు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు జీతాలు వచ్చేవరకు తాము పనులు చేయనీయమని అన్నారు. ఇక్కడున్న నాయకులు ప్రజాపతినిధులు అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## కల్హేర్ లో రోడ్డు ప్రమాదం: బైక్ ను ఢీకొన్న ఆటో.. వ్యక్తి మృతి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మండలం, రోడ్డు ప్రమాదం జరిగింది. మార్డి గ్రామానికి చెందిన చింతల భూమయ్య (35) తన బైక్ పై కృష్ణాపూర్ గ్రామం వైపు పొలం వద్దకు వెళుతుండగా, కృష్ణాపూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని ఆటో ఢీకొట్టింది. ఈ ఘటనలో భూమయ్య అక్కడికక్కడే మృతి చెందారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కోరుట్లలో సేవాపక్షం మండల కార్యశాల నిర్వహణ



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** సెప్టెంబర్ 17 తేదీన నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని ప్రతీ బూత్ లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుట్ల బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ కోరారు. శనివారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో సేవాపక్షం మండల కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, మండల సేవాపక్షం ఇంచార్జి భూమేష్, బిజెపి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ లు మాట్లాడుతూ బిజెపి జాతీయ పార్టీ పిలుపు మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు బూత్ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క బూతులలో రక్తదానం, స్వచ్ఛభారత్, సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సెప్టెంబర్ 17,న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు, తెలంగాణ విమోచన దినోత్సనం ఘనంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల్లో బూత్ స్థాయిలో బీజేపీ కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి ఎక్కువ సంఖ్యలో వార్డు మెంబర్లుగా గెలవాలని, కోరుట్ల మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా పక్వాడ కోరుట్ల పట్టణ కన్వీనర్ సుధవేణి మహేష్, కో కన్వీనర్ ఎర్ర రాజేందర్, ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్, సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్, ఇందూరి తిరుమల వాసు, రాచమడుగు శ్రీనివాసరావు, పోతుగంటి శ్రీనివాస్, ఇందూరి సత్యం, గిన్నెల శ్రీకాంత్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలాల సాయిచంద్, ముల్క ఆంజనేయులు, నేమురి విజయ్, కార్యదర్శి ఓం ప్రకాష్, గుద్దేటి రాజేందర్, రాధారపు సత్యనారాయణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లల నారాయణ రెడ్డి, ఉరుమల్ల చరణ్, అక్మల్, మ్యాకాల గణేష్, నల్ల రాజ్ కుమార్, చింతకింది గోపాల్, వళ్ళోజి నగేష్, బీజేవైఎం నాయకులు ధమ్మా సంతోష్, రాగంశెట్టి సాయి కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోండి

**- బరిగెల గోపి, ప్రధానోపాధ్యాయుడు**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** చెన్నూరు పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బరిగెల గోపి ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. 5వ తరగతి నాన్ మైనార్టీస్ కోటాలో పలు సీట్లు ఖాళీలు ఉన్నాయని, అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే మెరిట్ ఆధారంగా సీట్లు భర్తీ చేస్తామని ప్రధానోపాధ్యాయుడు గోపి తెలిపారు.

## కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ స్పాట్ అడ్మిషన్లు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** డిగ్రీలో మిగిలిపోయిన సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు ఉన్నత విద్యా మండలి దోస్త్ ద్వారా షెడ్యూలు విడుదల చేసిందని కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సాందీప్, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఏ.లక్ష్మణ్ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ ఫిజికల్ సైన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్, బి.ఎ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ సీట్లు ఖాళీగా ఉన్నాయని, కోర్స్ వారిగా, క్యాటగిరి వైజ్ గా దోస్త్ స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 15,16 తేదీలలో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ నిజ ధ్రువపత్రాలు, జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని సూచించారు. పదో తరగతి, ఇంటర్ మార్కుల మెమో, టీసీ, 04,వ తరగతి నుంచి ఇంటర్ వరకు బోనఫైడ్స్, కులం, ఆదాయ ధ్రువపత్రాలు, రెసిడెన్స్ సర్టిఫికెట్, వొకేషనల్ విద్యార్థులైతే బ్రిడ్జి కోర్సు సర్టిఫికెట్, దోస్త్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 425 అవసరమవుతాయని చెప్పారు. స్పాట్ అడ్మిషన్ పొందినవారికి ఫీజు రీయింబర్స్మెంట్ సౌకర్యం ఉండదని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ లో రాష్ట్ర "నారి శక్తి" సంస్థ లోగోని లాంచ్ చేసిన తీన్మార్ మల్లన్న పాల్గొన్న సంస్థ చైర్మన్ జ్యోతి పండాల్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14రిపబ్లిక్ న్యూస్** జహీరాబాద్ కి చెందిన "నారి శక్తి" సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ జ్యోతి పండాల్ ఆధ్వర్యంలో హైదరబాద్ లోని బిసి పొలిటికల్ జె.ఏ సి రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న చే రాష్ట్ర "నారి శక్తి" సంస్థ లోగో ను ఆవిష్కరించి తీన్మార్ మల్లన్న జ్యోతి పండాల్ ను సన్మానించడం జరిగింది

ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడతూ మహిళలు సాధికారత సాధించినప్పుడే దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జె.ఏ సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ గారు, జె.ఏ సి నాయకులు శ్రీ కొనదొడ్డి నర్సింహ్మా (జహీరాబాద్ ఇంచార్జ్), తీన్మార్ మల్లన్న టీం శ్రీకాంత్, జగన్నాథ్, నాయకులు శ్రీ బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ , శ్రీ సింగారం రవీందర్ , శ్రీ కొట్ల వాసుదేవ్ , శ్రీ సుతారపు రంగన్న తదితరులు పాల్గొన్నారు




## ఖోఖో పోటీల్లో రన్నర్ అప్ గా నిలిచిన శిశు మందిరం విద్యార్థులు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని మినీ స్టేడియంలో జరిగిన ఎస్ జిఎఫ్ క్రీడా పోటీలలో కోరుట్ల శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు అండర్ 14 ఖోఖో పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. మొదటి నుండి ఉత్తమ ప్రదర్శన చేస్తూ ఫైనల్ కు చేరుకొని, ఫైనల్లో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన కోరుట్ల శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులను ప్రబంధకారిని సమితి సభ్యులు అభినందించారు. విద్యార్థులకు క్రీడల పట్ల విశ్వాసాన్ని కలిగిస్తూ క్రీడలలో రాణించే విధంగా ఉత్తమమైన కోచింగ్ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు సుమతి, క్రాంతి, అనిల్, పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ లను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కంటి చూపు కోల్పోయిన బాలుడికి రూ.7 లక్షల ఆర్థిక సాయం చేసిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సహా గృహంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం కంటి చూపు కోల్పోయిన బాలుడి కుటుంబానికి రూ.7 లక్షల ఆర్థిక సాయం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అందజేశారు. కంటి చికిత్స కోసం తన తల్లిదండ్రులు రూ. లక్షల అప్పు చేశారని, తమకు సాయం చేయాలని జగ్గారెడ్డి దగ్గరకు కామారెడ్డి జిల్లాకు చెందిన బాలుడు వచ్చాడు. తక్షణమే స్పందించి ఆర్థిక సాయం చేయడంతో పాటు స్మార్ట్ ఫోన్ కూడా జగ్గారెడ్డి కొనిచ్చారు. భవిషత్ లో యూట్యూబ్ ఛానెల్ కూడా పెట్టిస్తానని జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు.

## ఎస్బీఐ యోనో సంబంధించిన సందేశాలతో జాగ్రత్త

**: కల్హేర్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14రిపబ్లిక్ న్యూస్** కల్హేర్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డిమాట్లాడుతూ ఎస్బిఐ యోనో సంబంధించిన సందేశాలు సామజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయని వాటిని డౌన్లోడ్ చేయవద్దని కల్హేర్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి సూచించారు. గత రెండు మూడు రోజులుగా సామజిక మాధ్యమాల్లో వస్తున్నందున జాగ్రత్తగా ఉండాలని ఇన్స్టాల్ చేస్తే ఫోన్ హ్యాక్ అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏదైనా గ్రూపుల్లో వస్తే వెంటనే తొలగించాలని, ఆ నంబర్ కూడా తొలగించాలన్నారు.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

**- రాపిడ్, బ్లిట్జ్ విభాగాలలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు - రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ జి.రవికృష్ణ.**

**నంద్యాల,సెప్టెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో శని వారం నంద్యాలలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో, ముని నాగలక్ష్మి స్మారక రాష్ట్రస్థాయి రాపిడ్, బ్లిట్జ్ టోర్నమెంట్, ముని నాగలక్ష్మి సోదరుడు రాజేష్ సౌజన్యంతో ఘనంగా ప్రారంభమైంది.నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని,ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రెండు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో రాపిడ్, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందులో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సంఘం తరఫున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ పోటీలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు.ఆంధ్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి ,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి, టోర్నమెంట్ నిర్వాహకులు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆది వారం సాయంత్రం ముగింపు ఉత్సవంలో విజేతలకు పతకాలు, ట్రోఫీలు బేతంచెర్ల పాలిటెక్నిక్ కళాశాల ఓ ఎస్ డి రాజేష్ సౌజన్యంతో బహూకరించడం జరుగుతుందని తెలిపారు.సభానంతరం డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ చెస్ బోర్డు పై పావులు కదిపి చదరంగం పోటీలను లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ స్పాన్సర్ రాజేష్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు కోశాధికారి అమిదేల జనార్ధన్, డాక్టర్ నీలా ప్రసాద్,ఆంధ్ర రాష్ట్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి మరియు జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు సుజాత, జిల్లా చెస్ సంఘం ప్రతినిధులు రాజా రమేష్ చక్రవర్తి, ఇమామ్,కర్నూలు జిల్లా చెస్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, ప్రకాశం జిల్లా చెస్ ప్రెసిడెంట్ కొండారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు,రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన చదరంగం క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, కోచ్ లు పాల్గొన్నారు.



చెస్ పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి,డాక్టర్ జి.రవికృష్ణ.

# హిందీ భాషకు అంకితభావంతో సేవలందిస్తున్న షేక్ హుస్సేన్ బాషా.

**నంద్యాల, సెప్టెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్)** :సెప్టెంబర్ 14న మన దేశం హిందీ దివస్ జరుపుకుంటున్న సందర్భంలో, హిందీ భాషను ప్రజలకు దగ్గర చేసిన ఒక నిజమైన శ్రద్ధావంతుడిని స్మరించుకోవాలి. ఆయనే షేక్ హుస్సేన్ బాషా .హుస్సేన్ బాషా కేవలం ఉపాధ్యాయుడే కాదు %-% ఆయన ఒక గురువు స్వరూపం, ఒక మార్గదర్శకుడు, ఒక మిత్రుడు. హిందీ ఉపాధ్యాయుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించి, అనేక పాఠశాలల్లో కష్టపడి పనిచేశారు. విద్యార్థులకు హిందీ భాషను పూర్తిగా బోధించడమే ఆయన ప్రధాన లక్ష్యం. కేవలం బోధనే కాకుండా, విద్యార్థులు అర్థం చేసుకునే వరకు ఓర్పుతో నేర్పించేవారు.తనకు ఎటువంటి




పెద్ద సహాయం లేకపోయినా, అద్భుతమైన కష్టపడి పనిచేసే తత్వం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టింది. చిన్నప్పటినుంచి ఆయనకు హిందీపై ఆసక్తి పెంచిన గురువు సయ్యద్ ఇస్మాయిల్ . ఆయన ప్రేరణతో హిందీ భాష అభివృద్ధికి నంద్యాల పట్టణంలో ప్రవేటు పాఠశాలలో హిందీ భాషా పోటీలను తన గురు ఇస్మాయిల్ సర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ నంద్యాల పట్టణంలో హిందీ భాషాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న హుస్సేన్ బాషా జీవితమంతా హిందీ భాషకు సేవ అంకితం చేశారు.విద్యార్థులు మాత్రమే కాదు, ఆయనను కలిసిన ప్రతి ఒక్కరూ ఆయనను కుటుంబసభ్యుడిలా, స్నేహితుడిలా భావించారు. సమాజంలో గౌరవం పొందిన వ్యక్తిగా, తన కృషి వల్ల అందరికి ఆదర్శంగా నిలిచారు.షేక్ హుస్సేన్ బాషా నిజమైన కష్టపడే హీరో.

# కళారాధన వక్తృత్వ పోటీలలో ఉపన్యాస ప్రతిభ చూపిన విద్యార్థులు

**ఆదివారం సాయంత్రం ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్లో ముగింపు ఉత్సవం, బహుమతుల ప్రదానం**

**నంద్యాల, సెప్టెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ ల సంయుక్త నిర్వహణలో,రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో ఈ నెల 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా శనివారం జూనియర్ విభాగంలో డాక్టర్ రవి కృష్ణ క్విజ్ మాస్టర్ గా, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీకాంత్, రవి ప్రకాష్ ల నిర్వహణలో క్విజ్ పోటీలను నిర్వహించారు.జరిగిన ఈ క్విజ్ పోటీలో 7 పాఠశాలల నుండి ఐదు మందితో కూడిన జట్లు పోటీ పడ్డాయి. దేశ స్వాతంత్ర ఉద్యమ చరిత్ర, గాంధీజీ జీవితం, క్రీడలు, సాంస్కృతిక రంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ, చరిత్ర, సాహిత్యం వంటి అంశాలపై 8 రౌండ్లలో రెండు గంటలపాటు సాగిన క్విజ్ పోటీలో విద్యార్థులు అబ్బురపరిచేలా సమాధానాలు చెప్పి ప్రతిభను చాటుకున్నారు.

**జూనియర్ క్విజ్ పోటీ విజేతలు:**

గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్,రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ,ద్వితీయ స్థానాలలో నిలవగా, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సత్యసాయి స్కూల్ తృతీయ స్థానం సాధించారు.చాణక్య ,జ్యోతిర్మయి, టెక్కే పురపాలక పాఠశాలల జట్లు స్పెషల్ జ్యూరీ బహుమతులు సాధించారు.



**కథ చెబుతా వింటారా.? పోటీలు:**

సబ్ జూనియర్ కేటగిరిలో మూడవ తరగతి లోపు బాల బాలికలు తెలుగు, ఆంగ్ల, హిందీ భాషలలో కథ చెప్పే పోటీలో వందమంది బాలలు చక్కటి హావభావాలతో, అకట్టుకునేలా కథలు వినిపించారు.స్పాట్ వక్తృత్వ పోటీలలో ఉపన్యాస ప్రతిభ చూపిన విద్యార్థులు

**స్పాట్ వక్తృత్వ పోటీలో,**

"ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత,నీ జీవిత లక్ష్యం ఏమిటి,లక్ష్యాన్ని ఎలా సాధించాలనుకుంటున్నారు, సోషల్ మీడియా ప్రయోజనాలు, దుష్పరిణామాలు" అనే మూడు అంశాలలో, తాము పాల్గొనడానికి ఐదు నిమిషాల ముందు ఏదో ఒకటి ఎంపిక చేసుకుని ఉపన్యాసం ఇచ్చే పోటీలో విద్యార్థులు తమ ఆలోచన శక్తిని పదును పెడుతూ, విషయపరిజ్ఞానాన్ని వినియోగించి చక్కటి ఉపన్యాసాలు ఇచ్చారు.శనివారం జరిగిన కార్యక్రమాలలో న్యాయ నిర్ణేతలుగా అవ్వారి శేషఫణి,అన్నెం శ్రీనివాసరెడ్డి,నరేంద్ర,డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా,రబ్బాని,హుస్సేన్ మియా వ్యవహరించారు.పోటీల నిర్వహణలో కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ, కార్య నిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్ ,ఉపాధ్యక్షులు బవిరిశెట్టి శ్రీకాంత్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, కార్యాలయ కార్యదర్శులు వెంకటేశ్వర్లు,ఆలా మధు, మజీద్, సూర్య, ఇస్మాయిల్, ముజామిల్ పాల్గొన్నారు.

**ఆదివారం మాతృభూమికి కళార్చన ముగింపు ఉత్సవం**

ఆదివారం సాయంత్రం ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్లో మాతృభూమికి కళార్చన 25 వ సంవత్సరం ముగింపు ఉత్సవం నిర్వహిస్తారు. ఈనెల 1వ తేదీ నుండి నిర్వహించిన వివిధ పోటీల్లో 4,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీటిలో విజేతలుగా నిలిచిన 350 మందికి షీల్డ్ లు బహుమతులుగా అందజేస్తారు.

**ముగింపు ఉత్సవంలో వేషధారణ పోటీలు**

దేశ నాయకుల వేషధారణ, సామాజిక చైతన్యం కలిగించే వేషధారణ పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో నిర్వహిస్తారు.

# పిడుగు పాటుకు వ్యక్తి మృతి

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలో సింగవరం గ్రామానికి చెందిన కటికల పుష్పరాజు 45 అనే వ్యక్తి పిడుగు పాటుకు గురై మృతి చెందిన సంఘటన చోటు శనివారం చేసుకుంది.పుస్పరాజు తన పొలంలో పని చేసుకుంటూ ఉండగా సుమారు నాలుగు గంటల సమయంలో ఒక్క సారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ శబ్దంతో అతని పొలం సమీపంలో పిడుగు పడినట్లు స్థానికులు తెలిపారు.బారీగా శబ్దం వినిపంచడంతో స్థానికులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే అప్పటికే పుష్పరాజు ఆయన పొలం వద్ద మృత్యు ఒడికి చేరుకున్నట్లు గుర్తించారు.మృతుడి తమ్ముడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదనీ ఎస్ఐ జగన్ మోహన్ తెలిపారు.


మృతుడు పుష్పరాజు (ఫైల్ ఫోటో)

# చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు బదిలీ



**చిత్తూరు రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 13**

చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు బదిలీ అయ్యారు ఆయన స్థానంలో బాపట్లలో పని చేస్తున్న తుషార్ డూ డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్రవ్యాప్తంగా 14 జిల్లాల ఎస్పీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలవడ్డాయి

# వైద్యులు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



:సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గెలువు సహదేవుడు.

**నంద్యాల, సెప్టెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** సెప్టెంబర్29 న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఐడిఏ రాయలసీమ శాఖ వారు నంద్యాల జిల్లా దంత వైద్యులకు ఒక గుండె వ్యాధుల అవగాహన శిబిరం నిర్వహించారు.నంద్యాల ఇండస్ కార్డియాక్ సెంటర్ ప్రముఖ గుండె వైద్యులు డాక్టర్ యం.మురళీ కృష్ణ, డాక్టర్ యస్.జహంగీర్ భాషా, నంద్యాల సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ గెలివి సహదేవుడు మాట్లాడుతూ వైద్యులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, రోజూ కనీసం 45 నిముషాల నడకతో పాటు ఒత్తిడిని తగ్గించే యోగా, ధ్యానం చేయాలని సూచించారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 2 కోట్లకు పైగా జనాభా గుండె జబ్బుల వలన మరణిస్తున్నారని, వయసుతో నిమిత్తం లేకుండా గుండె జబ్బులు,హై బిపి సమస్యలు వస్తున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ కనీసం సంవత్సరానికి ఒకసారైనా గుండె పరీక్షలు చేయించుకొనాలని తెలిపారు.అలాగే గుండె జబ్బులు ఉన్నవారు, గుండె ఆపరేషన్ చేయించుకున్న వారికి దంతవైద్య చికిత్సల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐడిఏ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు డా"కె.కిషోర్ కుమార్,కార్యవర్గ సభ్యులు డా"వరుణ్ కుమార్ రెడ్డి,డా"సునీల్ జాషువా,డా"చాందినీ, డా"రాజీవ్,డా"రవి కుమార్,డా"అనిల్ కుమార్,డా"ఈశ్వరి,డా"మల్లేశ్వర రెడ్డి,డా"ప్రభాకర్ రెడ్డి,డా"సుబ్బారెడ్డి,డా"సంతోష్,డా"చైతన్య,డా"గురు ప్రసాద్,డా"శ్రావణ్, డా"రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు మరియు వెలుగోడు, ఆత్మకూరు, కోవెలకుంట్ల, బనగానపల్లె ప్రాంత దంత వైద్యులు పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ లో భారత జట్టుకు ఎంపికైన పబ్బతి చిన్మయి శ్రేయ.



**నంద్యాల , సెప్టెంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్ద్వానీ పట్టణంలో జరిగిన అండర్ 17 జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీ లలో నంద్యాల పట్టణానికి చెందిన పబ్బతి చిన్మయి శ్రేయ అద్భుత ప్రతిభ కనబరిచి భారత జట్టుకు ఎంపికైందని డీఎస్సీ ఫెన్సింగ్ కోచ్ లక్ష్మణ్ తెలిపారు .త్వరలో జరగబోయే ఆసియా స్థాయి ఫెన్సింగ్ పోటీలలో కూడా చిన్మయి శ్రేయ పాల్గొని మన నంద్యాల పట్టణానికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు కోచ్ లక్ష్మణ్ తెలిపారు. పట్టణంలో ప్రముఖులు పబ్బతి చిన్మయి శ్రేయకు అభినందనలు తెలిపారు.

# ఆత్మకూరు టౌన్ లో వెంగల్ రెడ్డి నగర్ నందు గ్రామసభ నిర్వహణ

## ఆత్మకూరు డిఎస్పి రామాంజీ నాయక్





**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని అన్ని స్టేషన్ల పరిధిలో గ్రామసభలు/పల్లె నిద్ర నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు ఇన్స్పెక్టర్ రాము, సిబ్బందితో ఆత్మకూరు టౌన్ లో వెంగల్ రెడ్డి నగర్ నందు గ్రామసభ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలు నియంత్రించాలంటే ముందుగా ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లయితే 1930 కి ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మోటర్ సైకిల్ పై ప్రయాణించే వారు తప్పనిసరి హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్లు ధరించకపోతే అనుకోని విధంగా ఏదైనా ప్రమాదం జరిగితే చనిపోయి ప్రమాదం ఉందని తెలియజేశారు. బాల్య వివాహాల గురించి తెలియజేసి యుక్త వయసు వచ్చేవరకు బాగా చదువుకోవాలని బాల్యవివాహాలు చేసుకోకూడదని, వాళ్ళ వివాహాలు చేసుకోవడం వలన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేయడమైనది. దొంగతనాలు గురించి తెలియజేసి మీ దగ్గర బంగారు ఆభరణాలు విలువైన వస్తువులు డబ్బులు ఉన్నట్లయితే బ్యాంకు నందు లాకర్లో ఉంచుకోవాలని వారికి తెలియజేయడమైనది. ఎవరికైనా సమస్యలు ఉన్నట్లయితే ముందుగా పోలీస్ స్టేషన్ కు డిఎస్పీ ఆఫీసుకి గాని వచ్చి పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలియజేయడమైనది.

# మహానంది ఏపీ టూరిజం వసతి గృహాల అభివృద్ధికి సహకరించండి

**- మహానందిలో ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ పూజలు**







**మహానంది, సెప్టెంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** మహానందిలోని ఏపీ టూరిజం వసతి గృహాల సముదాయ అభివృద్ధికి సహకరించాలని డివిజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని కోరారు. మహానందీశ్వర స్వామి దర్శనానికి శనివారం వచ్చిన ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ ముందుగా స్థానిక మహానంది ఏపీ టూరిజం వసతి గృహాల సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ అంశాలపై చర్చించారు. రెస్టారెంట్, వసతి గృహాలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వచ్చే నెలలో జరిగే బోర్డు సమావేశంలో చర్చించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.

**మహానందీశుడి సన్నిధిలో పూజలు:** ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, కుటుంబ సభ్యులు శనివారం రాత్రి మహానందిలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఉమ్మడి జిల్లాల ఏపీ టూరిజం శాఖ డీవీఎం లక్ష్మీనారాయణ, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు శ్రీ కామేశ్వరీ దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. పూజల అనంతరం స్థానిక కళ్యాణ మండపంలో స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనం చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com